

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

జిల్లా కలెక్టర్ అంకిత్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 12, అక్టోబర్ 2026 16 పేజీలు



16లో...

## సీఎం చేతుల మీదుగా పామాయిల్ ఫ్యాక్టరీ

# ప్రారంభోత్సవం

వచ్చేనెల ఆఖరుకల్లా ఫ్యాక్టరీ పనులు పూర్తి చేయండి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

ఫ్యాక్టరీ పనులుపరిశీలించిన మంత్రి

**సత్తుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో ఆయిల్ పేడ్ చే రూ115 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అధునాతన మలేషియా టెక్నాలజీతో నూతనంగా



15లో...

## ఎల్‌నినో ప్రభావం పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రైతులు రెండో పంట వేసి ఇబ్బంది పడొద్దు

యూనిట్‌కు రూ.15 చెల్లించినా విద్యుత్తు దొరకని పరిస్థితి

తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శతవిధాల కృషి

భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు ప్రణాళిక

**కూసుమంచి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త ) :**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర జల వనరుల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# భూ సమస్యలకు భూ భారతి భరోసా ఇస్తుందా?

సిబ్బంది కొరతతో ఏళ్ల తరబడి పెండింగ్‌లో దరఖాస్తులు!

పూర్తిస్థాయి తహశీల్దార్ ఉన్నా.. సర్వేయర్ పోస్టు ఖాళీతో రైతులకు తప్పని ఎదురుచూపులు

**ములకలపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



సీఎస్‌లో...





16లో...

# ఇల్లందు అంగన్వాడి టీచర్స్ ఎంపికల్లో అవకతవకలు

దరఖాస్తు ఒక కేంద్రానికి ఇంటర్వ్యూ మరో కేంద్రానికి

బహిరంగంగా దరఖాస్తుదారుల ఆరోపణలు ఫిర్యాదులు

**ఇల్లందు, ప్రభాతవార్త:**

## రెండు జిల్లాల రోడ్డు.. అడవిలోనే..

# బ్రేక్




రూ.9.75 కోట్లతో 10.60 కి.మీ. రహదారి నిర్మాణం

"రాజారావుపేట-కేసుపల్లిఖి మధ్య కిలోమీటరు మేర అసంపూర్తి

అటవీశాఖ అనుమతుల కోసం ఎదురుచూపులు

ఏడాదిన్నర దాటినా పూర్తికాని పనులు

**జూలూరుపాడు, ప్రభాతవార్త**



సీఎస్‌లో...





# కనకదుర్గ ఆలయం మాజీ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక పూజలు

**వరంగల్ సిటీ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

వరంగల్ ఓ సిటి లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన మాజీ మంత్రి కొండా సురేఖ కు పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి దసరా శరన్నవరాత్రులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని, పిల్లలకు మంచి బుద్ధి,చదువులు రావాలని వేడుకున్నట్టు తెలిపారు.అలాగే తెలంగాణ నిధులు రావాలని, మహాలక్ష్మి దేవి కరుణ రాష్ట్రం పై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్,మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసుల సమస్యలను పట్టించుకోని ఐటీడీఏ

### ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్

### ములుగు జిల్లా ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏ ఎస్పీ) నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**వెంకటాపురం, ప్రభాతవార్త**

ఆదివాసుల సమస్యలను పట్టించుకోవడంలో ఐటిఏ అధికారులు పూర్తి వైఫల్యం చెందారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ ఆరోపించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ములుగు జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ కార్యకర్త లను ఉద్దేశించి మాట్లాడారు.5వ షెడ్యూల్ భూభాగంలో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఏలను పాలక ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించకుండా నిరక్ష్య ్యం, నిర్వీర్యం చేస్తున్నాయని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ములుగు జిల్లా నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు తెలిపారు.

**ములుగు జిల్లా నూతన కమిటీఎన్నిక**

**జిల్లా అధ్యక్షులుగా కనితి శేషారావు,**

జిల్లా కార్యదర్శులుగా..బొగ్గుల సమ్మయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, బొగ్గుల నారాయణ, సోడి శరత్ కుమార్, ఉయిక జగన్, సనప మోహన్ రావు, ఉయిక గోపి, వంక వెంకటేష్, గుమ్మడి నారాయణ, పరిష్కా రాజకుమారి, కారం స్వరూప, ఢిల్లీ ధనలక్ష్మి ్మి, కారం అనసూయ, యాలం సడాలి లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ములుగు జిల్లా నూతన కమిటీ సభ్యులు ఉద్యమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ఆదివాసీలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఇర్ప రాజు, పాయం రమేష్, ఈకే నాగేశ్వరరావు, ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సుంచు సుధాకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య, సోలం రామారావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భాస్కర్, బంగారు సారంగపాణి, కల్తీ వినోద్, కనితి శేషారావు, బొగ్గుల సమ్మయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, సోడి శరత్ కుమార్, ఉయిక జగన్, బొగ్గుల నారాయణ, ఉయిక గోపి, పీర్ల మల్లికార్జునరావు, సోడి నాగేంద్ర బాబు, సోయం రాముడు, మడకం గోపి, ఉయిక సుబ్బయ్య, పరిష్కా రాజకుమారి, ఢిల్లీ ధనలక్ష్మి ్మి, కారం స్వరూప, కారం అనసూయ, యాలం సడాలి, ఉయిక జ్యోతి, బొగ్గుల గోపి, ఉయిక ప్రవీణ్, ఉయిక శివ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కామన్ స్కూల్ విధాన అమలుకై దేశవ్యాప్త ఉద్యమం అనివార్యం



**మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:**

కామన్ స్కూల్ విధాన అమలుకై దేశవ్యాప్త ఉద్యమం అనివార్యమని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. ఆదివారం మండలశాఖ అధ్యక్షులు ఘనపురం బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి మాట మార్చాయని, నిధులు కేటాయించకపోగా,కనీస వసతులు లేని అనేక ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,విశ్వవిద్యాలయాలకు విచ్చలవిడిగా అనుమతులిస్తూ, విద్యను పూర్తిగా వ్యాపార సరుకుగా మార్చి,పేద ప్రజలకు దేవాలయాలుగా చలామణి అవుతున్న ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తూ విద్యను పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు అప్పగించి చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. ఈ క్రమంలో దేశంలోని ప్రజాతంత్ర శక్తులంతా ఏకమై కామన్ స్కూల్ విధాన స్థాపనకు దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టడం ప్రస్తుత దేశవ్యాప్త చారిత్రక అవసరమన్నారు.జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రజలు అడగకముందే నూతన విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం ఎవరి ప్రయోజనాల కోసమో ముఖ్యమంత్రి గారే సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ప్రజల సహకారంతో ఉన్న విద్యాసంస్థలను కాపాడుకోవడం కోసం ప్రజాస్వామ్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి,మండల బాధ్యులు భూక్య ప్రకాష్,తల్లాడ శ్రీనివాసరావు, విఎండి రఫీక్,గుగులోతు సరిరాం,బానోతు మంగీలాల్,చిందం శ్రీనివాస్, దబ్బా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సెంటర్‌లో దుర్గమ్మను దర్శించుకున్న సర్పంచ్ దంపతులు

**బయ్యారం,ప్రభాతవార్త,అక్టోబర్11:**

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మొదటి రోజు బాలత్రిపురసుందరి దేవి రూపంలో పూజలందుకుంటున్న దుర్గామాతను బయ్యారం సర్పంచ్ దంపతులు గుగులోత్ శాంతి కిషన్ నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బయ్యారం గాంధీ సెంటర్‌లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆలయం భక్తులతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సాహితి రంగంలో సమ్మెట వెంకటేశ్వర్లుకు జాతీయస్థాయి అవార్డు



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

సాహితి రంగంలో మహబూబాబాద్‌కు చెందిన సమ్మెట వెంకటేశ్వర్లను జాతీయ స్థాయి అవార్డు వరించింది. శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ 6వ వార్షికోత్సవ ఉత్సవాలు సంస్థ అధ్యక్షుడు దూడపాక ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సాహితీరంగంలో కృషిచేస్తున్న 39మందికి జాతీయ స్థాయి విజయదశమి పురస్కాలు-2026 అందజేశారు. ఇందులో భాగంగా మహబూబాబాద్‌కు చెందిన సమ్మెట వెంకటేశ్వర్లకు విజయదశమి పురస్కారంతో పాటు స్వర్ణకంకణం, గోల్డ్ మెడల్, పురస్కార పత్రం, మెమోంటోను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంక విజయదుర్గాభవాని, దూడపాక శ్రీధర్, గోపాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో రైతునేస్తం కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

### మహిళా రైతుల భాగస్వామ్యానికి ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జిల్లాలోని అన్ని రైతువేదికల్లో ఈనెల 12న నిర్వహించనున్న రైతునేస్తం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రబీపంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ, అనువైన పంటలఎంపిక, శాస్త్రీయసాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.ప్రతి రైతువేదికకు కనీసం 200 మంది రైతులు హాజరయ్యేలా, సోమవారం ఉదయం 11గంటలలోపు రైతులు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా రైతులకు ప్రత్యేక ప్రాధాన్యంకల్పించి, స్వయం సహాయకసంఘాల ద్వారా వారిని కార్యక్రమానికి సమీకరించాలని ఆదేశించారు.సహజ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్ వంటి పథకాలద్వారా లబ్ధిపొందిన ప్రగతిశీల రైతులను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్లలో ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

# అమ్మవారికి బంగారు ముక్కుపుడక సమర్పించిన భక్తుడు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 11:**



మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శర న్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాదేవి అమ్మవారికి మండల కేంద్రానికి చెందిన పుణ్యం అనిత కిరణ్ కుమార్ దంపతులు ఐదు గ్రాముల బంగారు ముక్కుపుడకను బహుకరణగా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పుణ్యం కిరణ్ కుమార్ అనిత దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి ఆ దుర్గ మాత కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ,అష్టైశ్వర్య ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముక్కెర బిక్షపతి , నూక ప్రభాకర్ ,చెల్పూరి రామనాథం, గంజి రమేష్ ,మడిగల నరేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహభావం,ఐక్యతకు క్రీడలు వారధులు.

**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 11.**

దసరా పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామం లో గల మైదానంలో జానంపేట గ్రామానికి చెంది నకీర్తిశేషులు కట్టం సాయి రాఘవ,పసుపులేటి విశ్వనాథ్ కార్తీక్ జ్ఞాపకార్థంగా మేగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా స్థానిక తహసిల్దార్ అప్కా రమేష్, ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్,స్థానిక సర్పంచ్ సోడే విజయలక్ష్మి, ఇ బయ్యారం సర్పంచ్ చందర్రావు హాజరయ్యారు. టోర్నమెంట్ ను తాసిల్దార్ రమేష్ టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా యువతలో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు.యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కీర్తిశేషులు కట్టం సాయి రాఘవ,పసుపులేటి విశ్వనాథ్ కార్తీక్ జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అయన అన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంత తనేటి ఉరుకుల పరుగుల జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఎస్సై అన్నారు.తాసిల్దార్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు చదువుతోపాటు క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు.క్రీడల్లో



పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని,ఒత్తిడిని అధిగమించే సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. ముఖ్యంగా క్రికెట్ వంటి జట్టు క్రీడలు పరస్పర సహకారం, సమన్వయం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. క్రీడాకారులు మైదానంలో ప్రదర్శించే ప్రతిభ వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని అన్నారు.క్రీడల్లో గెలుపు సాధించినప్పుడు పొంగిపోకుండా, ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా ముందుకు సాగడమే నిజమైన క్రీడాస్ఫూర్తి అని ప్రతి ఓటమి విజయానికి ఒక పాఠమని,ప్రతి విజయం మరింత బాధ్యతను గుర్తుచేస్తుందని వివరించారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం అని కీర్తిశేషులు కట్టం సాయి రాఘవ,పసుపులేటి విశ్వనాథ్ కార్తీక్ జ్ఞాపకార్థంగా దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. క్రీడా మైదానం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని,జట్టు సభ్యుల మధ్య సమన్వయం,పరస్పర నమ్మకం,



బాధ్యతాయుతమైన ప్రవర్తన విజయానికి కీలకమని వివరించారు. దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ యువతకు క్రీడా వేదిక కల్పించడం మంచి పరిణామమని, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య రామ్ సహకారంతో దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించే దిశగా ప్రాధాన్యత సంతరించుకుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కల్పించడం, స్థానికంగా ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం కల్పించడం ఇటువంటి టోర్నమెంట్ల ముఖ్య ఉద్దేశాలుగా పలువురు క్రీడాకారులు సూచించారు. కార్యక్రమంలో భీమవరం ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, గంగిరెడ్డి సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చందా వరప్ర సాద్ పొనుగంటి పొనుగోటి చంద్రరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, కీసర సుధాకర్ రెడ్డి, సనప భరత్, కట్టా శ్రీనివాస్, లక్ష్మణ్,మహేష్ రెడ్డి, స్థానిక యువత క్రీడాభిమానులు పాల్గొన్నారు.

---

## తల్లాడ లో కోలాహలంగా కాంగ్రెస్
# అనుబంధం సంఘాల అధ్యక్షులు ప్రమాణ స్వీకారం

**తల్లాడ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల ప్రమాణ స్వీకారం కోలాహలంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మీరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు సందర్భంగా పార్టీ చేస్తున్న కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడంతో పాటు పార్టీ పటిష్టతకు దోహదపడే విధంగా కార్యవర్గం కృషి చేయాలని కోరారు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా కోడూరు రాము ప్రధాన కార్యదర్శిగా వడ్లమూడి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా తోట వెంకటేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తాళ్ల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడిగా మాగంటి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా ఎక్కిరాల చలపతి ఎస్టీ సెల్అధ్యక్షుడిగా భానుతు కృష్ణ ప్రధాన కార్యదర్శిగా భూక్య బాలకృష్ణ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎస్కె నిజాముద్దీన్ ఉపాధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా బేగ్ ప్రధాన



కార్యదర్శిగా షేకీ ఇమామ్ ఎస్కె జమాల్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ఐలూరు సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా వజ్రాల ప్రతాపరెడ్డి ఉపాధ్యక్షుడిగా పడాల రత్తయ్య ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల రంగ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆధూరి పుష్పావతి ప్రధాన కార్యదర్శిగా అలవాల భారతి ఉపాధ్యక్షురాలిగా గుడిపల్లి రమాదేవి సేవాదళ్ మండల అధ్యక్షుడిగా కటికి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా అయినాల నరసింహారావు ఉపాధ్యక్షుడిగా శీలం శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఎంపిక చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమై దయానంద్



మంత్రులు తుమ్మల పొంగులేటి పార్టీలకు అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం తాము కష్టపడి పని చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసరావు దుండేటి వీరారెడ్డి దిరిశాల నరసింహారావు జక్కంపూడి కిషోర్ వెదురు కృష్ణారెడ్డి తుమ్మలపల్లి రమేష్ కటికి కిరణ్ కుమార్ ఎర్రి నరసింహారావు మారెళ్ళ మల్లికార్జునరావు తాళ్ల జోసెఫ్. దీవె లా కృష్ణయ్య యరమల వెంకటనారాయణ రెడ్డి వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి కంచసాని వెంకటేశ్వర్లు పో ట్రూ శరత్ పైడిపల్లి జగన్ దగ్గుల భద్రారెడ్డి కోటేరు వెంకటరెడ్డి పాల్గొన్నారు

---

# తల్లాడ ఎదుళ్ల చెరువును పరిశీలిస్తున్న సర్పంచ్ పెరిక

**తల్లాడ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

తల్లాడ ఎదుల చెరువు ను తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు సిబ్బందితో కలిసి ఆదివారం పరిశీలించారు పది రోజులపాటు బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో చెరువు వద్ద మహిళలకు ఇబ్బంది కలక్కుండా ఉండటం కోసం ముందు జాగ్రత్తగా పరిశీలించి పంచాయతీ పరంగా మహిళలకు ఇబ్బంది లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిబ్బంది తో చర్చించారు



రాత్రి సమయాల్లో బతుకమ్మలు నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు సర్పంచ్ వెంట సిబ్బంది చాంద్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు

---

## నేరాలు-దారుణాలు



## కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవ రాత్రులు

**తల్లాడ అక్టోబర్ 11 ప్రభాతవార్త**



తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరించారు ఈ సందర్భంగా పది రోజుల అలంకరణకు తల్లాడ కు చెందిన గుంటుపల్లి శ్యామ్ మనీ పదివేల చీరలు అందజేశారు ఈ కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ మాధవి పాల్గొన్నారు

## సాయిన్ని లక్ష్మయ్య మృతి పార్టీకి తీరని లోటు



**తల్లాడ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సాయిని లక్ష్మయ్య మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటు సత్తుపల్లి డివిజన్ సిపిఎం కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర అన్నారు ఆదివారం మండల పరిదిలోని గోపాల్పేట లో సిపిఎం నాయకుడు సాయిని లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఆయన దేహంపై ఎర్రజెండా కప్పినివాళులర్పికప్పినివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్రావు సుంకర కృష్ణయ్య పేరు స్వామి వెంకటయ్య ఆలస్యం బుచ్చయ్య కూచిపూడి గోపాలరావు రాయల సీతారామ రావు ఇసనపల్లి రవి పేరసాని లత పాల్గొన్నారు

## మహిళలను ఢీ కొట్టిన ఆటో ఇరువురికి గాయాలు

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 11)**



దుమ్ముగూడెం మండలం బైరాగులపాడు గ్రామ శివారులో నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరు మహిళలను ఒక ఆటో ఢీ కొట్టిన సంఘటనలో ఆ ఇరువురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి శ్రీనగర్ కాలనీ గ్రామానికి చెందిన ఇరుగు నాగమణి ఈటె వెంకటలక్ష్మి లు ఇద్దరు బైరాగులపాడు గ్రామం నుండి నడుచుకుంటూ ఇంటికి వెళుతున్న క్రమంలో వారికి ఎదురుగా వేగంగా వస్తున్న ఆటో ఢీ కొట్టింది దీంతో వారి ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రులను దుమ్ముగూడెం పి హెచ్ సి తరలించి ప్రాథమిక చికిత్సల అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు

## ఆర్టీసీ బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:**

భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌లోని 15వ ప్లాట్‌ఫామ్‌పై గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన ప్రయాణికులు ఆర్టీసీ కంట్రోలర్‌కు సమాచారం అందించారు. దీంతో స్పందించిన వెంకన్న, ఆర్టీసీ



కానిస్టేబుల్ నగేష్ సహాయంతో 108 అంబులెన్స్‌లో సదరు వ్యక్తిని ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా, అనారోగ్య కారణాలతో అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు, ఇతర వివరాలు లభించలేదు. మృతదేహాన్ని భద్రాచలం మార్చురీలో భద్రపరిచారు.మృతుడి ఆనవాళ్లు: నల్లని శరీర ఛాయ, చిన్న గడ్డం కలిగి ఉన్నాడు. పసుపు రంగు టీషర్టు ధరించి, నడుము కింది భాగంలో ఎరుపు రంగు టవల్ చుట్టుకుని ఉన్నాడు.మృతుడి వివరాలు తెలిసిన వారు భద్రాచలం పోలీసులను సంప్రదించాలని ఎస్‌హెచ్ఓ కోరారు.సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 8712682105 8712682106




## గోమాంసం విక్రయాలను అడ్డుకున్న స్వాములు

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 11)



దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరబాక గ్రామ సమీపంలో గోమాంసం విక్రయిస్తున్న వ్యాపారస్తులను కొందరు స్వాములు అడ్డుకున్నారు గుట్టు చప్పుడు కాకుండా టూరు బాక గ్రామ శివారులో ఆవు మాంసం అమ్ముతున్నారని తెలుసుకున్న స్వాములు సమాచారాన్ని దుమ్ముగూడెం రెవెన్యూ శాఖ అధికారులకు ఇచ్చారు గోమాంసం విక్రయిస్తున్న స్థలానికి వెళ్లి విక్రయాలను అడ్డుకున్నారు గో మాంసం విక్రయాలపై దుమ్ముగూడెం అధికారులు కఠిన చర్యలు చేపట్టారు గోమాంసం విక్రయించిన గోవులను అక్రమంగా తరలించినా చర్యలు తీసుకుంటామని పలుమార్లు హెచ్చరించారు.

## పూనెం బాపనయ్య మృతి పార్టీకి తీరని లోటు

దుమ్ముగూడెం:ప్రభాతవార్త (అక్టోబర్ 11)

దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పూనెం బాపనయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు బాపనయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు మృతదేహాన్ని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ మాట్లాడుతూ బాపనయ్య చిన్ననల్లబెల్లి గ్రామ సర్పంచ్ గా పనిచేసిన సమయంలో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు గ్రామంలో రోడ్లు తాగునీటి వసతి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేశారుకాంగ్రెస్ పార్టీకి ఆయన నిజమైన సైనికుడిగా 40 సంవత్సరాలుగా సేవలందించారని ఆయన గుర్తు చేశారు దుమ్ముగూడెం మండలంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు ప్రతి ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా నిలిచేవారని అన్నారు ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి దుమ్ముగూడెం మండల ప్రజలకు తీరని లోటు అని అన్నారు ఈ విషాద సమయంలో బాపనయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరారు ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ స్థానిక సర్పంచ్ తునికి జయరావు మాజీ మండల అధ్యక్షుడు వీరమాచనేని వినీల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిలక వెంకటరమణారెడ్డి జిల్లా కార్యదర్శి సీరపు అప్పలరెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ది ప్రవీణ్ సీనియర్ నాయకులు మట్టా శివాజీ కుంజా శ్రీనివాసరావు పొడియం సుబ్బారావు సమ్మయ్య వేముల వెంకటేశ్వరరావు సందీప్ రెడ్డి మోతూరి శ్రీకాంత్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# క్రాంతి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పూల పండుగతో**

**వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను భద్రాచలంలోని క్రాంతి విద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా



పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. నేటి తరం విద్యార్థులు మన పండుగల విశిష్టతను తెలుసుకొని, వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. విద్యతో పాటు సాంస్కృతిక విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని, ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐకమత్యం, సృజనాత్మకత, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమశిల్ప, ఉపాధ్యాయ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 11)

దుమ్ముగూడెం మండల కేంద్రం దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన వేంచేసిఉన్న శ్రీఆత్మరామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీపరాభవ నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి ఆది వారం నాడు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి 7 వ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి మొదటి రోజు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు బుర్రవేముల గ్రామ వాస్తవ్యులు బోర శ్రీనివాస్ వెంకటలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు బోర శివ సంతోష్ జ్యోతిర్మయి దంపతులు చిన్న కుమారుడు ప్రవీణ్ కుటుంబ సమేతం గా ఇచ్చిన ముక్కుపుడక పట్టు వస్త్రములతో అమ్మవారిని అలంకరించారు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి కృపకు పాత్రులయ్యారు కోరుతున్నారు, అలాగే ఆది వారం నుండి ప్రారంభమైన ఈ వేడుకలు ఈనెల 20వ తేదీ విజయదశమి మంగళ వారం వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ వేడుకలు కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు భక్తులు మహిళలు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గా పరమేశ్వరి అమ్మవారిని బతుకమ్మ అమ్మవారి దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి కరుణ కటాక్షాలు పొందాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పిల్లలు వేద పండితులు కొంపల్లి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు



## పాత మార్కెట్లో వాహనాల తనిఖీలు

**- పెండింగ్ చలానాల వసూలుపై ప్రత్యేక దృష్టి**

**- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సీఐ సట్ల రాజు**

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ ప్రాంతంలో ఆదివారం సీఐ సట్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, ట్రాఫిక్ నిబంధనల అమలును పరిశీలించారు. వాహనాలపై పెండింగ్లో ఉన్న చలానాలను గుర్తించి, వాటిని సకాలంలో చెల్లించాలని వాహనదారులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని సీఐ రాజు సూచించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.



# మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలి

**జిల్లాలో ఉపాధి లేక**

**యువతకు ఇబ్బందులు**

**సమాజ అభ్యున్నతికి నిరంతర కృషి:**

**కొండ దేవయ్య పటేల్**

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:

మున్నూరు కాపుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్‌కు తక్షణమే రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్నూరు కాపు యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తమ



సమాజానికి న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణిని కొనసాగిస్తోందని ఆరోపించారు. కార్పొరేషన్ ప్రకటనలకే పరిమితం కాకుండా నిధులు విడుదల చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తెలంగాణలో మున్నూరు కాపుల జనాభా 40 నుంచి 50 లక్షల వరకు ఉంటుందని పేర్కొంటూ, గత ప్రభుత్వం 23 లక్షలుగా, ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షలుగా చూపడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సమాజ హక్కుల సాధన, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపుల వివరాల సేకరణకు కుటుంబ సభ్యత్వ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చామని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజమంతా ఐక్యంగా ఉండి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, తమ్మళ్ల వెంకటేశ్వరరావు (టీపీ), ధనం అడబాల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి కృష్ణ, రామలింగేశ్వరరావు, బందు వెంకటేశ్వరరావు, శశిధర్, ప్రసాద్, అక్కయ్య, వారాల వేణు, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**విజేతలకు బహుమతులు**

**అందజేసిన అల్లే సాయికిరణ్**

ఖమ్మం అర్బన్ అక్టోబర్ 11 (ప్రభాత వార్త)

ఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌లో అల్లే సాయికిరణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ బతుకమ్మ పాటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం అర్బన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నాళం సతీష్ పాల్గొని బతుకమ్మ వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు



మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. అల్లే సాయికిరణ్ ఆధ్వర్యంలో వేడుకలను చక్కగా నిర్వహించడంపై వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం మహిళల్లో ఆనందాన్ని నింపడంతో పాటు సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేసిందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ కి ముగ్గురు ఎంపిక

ఖమ్మం స్పోర్ట్స్, అక్టోబర్,11(ప్రభాత వార్త )



రాష్ట్రస్థాయి ఫుట్బాల్ కి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు జెడ్ పి హెచ్ ఎస్ ముగ్గురు విద్యార్థులు ముగ్గురు ఎంపిక అయ్యారని పాఠశాల పిడి బియ్యని కృష్ణయ్య తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 19 ఫుట్బాల్ సెలక్షన్స్ లో పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు లో పదవ తరగతి చదువుతున్న తుంగం ఉమా, ఎన్ వినీత , వి సంజన, సంగారెడ్డి జిల్లా సదాశివ్ పేట్ లో అక్టోబర్ 15 నుండి 17వరకు జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 19 ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికయ్యారని తెలియజేశారు. గతంలో తుంగం ఉమా 2025 లో రాష్ట్రస్థాయి జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైనట్లు వారు తెలియజేశారు, అండర్ 19 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ చంపియన్షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల పిడి కృష్ణయ్యను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి,గ్రామ పెద్దలు నూకారపు వెంకటేశ్వరరావు, భోజర్ల సూర్యం, పీట్ల కృష్ణమూర్తి, కృష్ణ, బండి మనోజ్, సైదులు మాజీ కార్పొరేటర్లు నిరంజన్ కుమార్, లలితా రాణి, జానీ మియా, బట్ట పోతుల సతీష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్ కాలంలో జాతీయస్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు .

# హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 11, ప్రభాత వార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే రావణ సంహార ఘట్టాన్ని హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం రావణ సంహార ఘట్టాన్ని ప్రదర్శించి, ధర్మం, సత్యం, న్యాయం యొక్క ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ, “రావణ సంహారం అనేది ఒక వ్యక్తి అంతానికి సంబంధించిన ఘట్టం మాత్రమే కాదు. అహంకారం, అన్యాయం, అధర్మం వంటి దుష్టశక్తులపై సత్యం, ధర్మం, న్యాయం సాధించిన విజయానికి ప్రతీక. రావణుడు గొప్ప పండితుడైనా, అహంకారం మరియు అధర్మం అతని పతనానికి కారణమయ్యాయి. ఎంతటి



జ్ఞానం, శక్తి ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోకపోతే పతనం తప్పదనే సందేశాన్ని ఈ ఘట్టం అందిస్తుంది. విద్యార్థులు జ్ఞానంతో పాటు వినయం, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవరచుకోవాలి“ అని సూచించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ఆర్. పార్వతి రెడ్డి మాట్లాడుతూ, “బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు. ప్రకృతిని ఆరాధించే, మహిళా శక్తిని గౌరవించే, కుటుంబ సభ్యులు, సమాజాన్ని ఒక్కతాటిపైకి తీసుకొచ్చే తెలంగాణ సంస్కృతికి ప్రతీక. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ బతుకుపైనే ఈ పండుగ విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను, మన సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందిస్తుంది. మన పండుగల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకుంటూ, మన మూలాలను భావితరాలకు అందించాలి“ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్ప్రింగ్ లీఫ్ ప్రిన్సిపల్ డి. కేశవ్ , ప్రైమరీ హెచ్.ఎం. మల్లం ప్రీతి, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ వి.చందన , అడ్మిన్ సరస్వతి , సెఫ్ ఇంచార్జ్ జెట్టి. యాకేష్ , ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్, డ్రాయింగ్ సంతోష్ , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 14 నుంచి 30వ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు

**భద్రాచలంలో అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్**

**విజేతకు రూ.60 వేలు.. రన్నరప్‌కు రూ.40 వేలు**

**అక్టోబర్ 31లోగా జట్ల నమోదు**

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక నెహ్రూ కప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు ఈ ఏడాది నవంబర్ 14 నుంచి 22వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ ఆదివారం జరిగిన సమావేశంలో పోటీల షెడ్యూల్‌ను వెల్లడించారు. 1994లో ప్రారంభమైన నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు ఈ ఏడాదితో 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.60 వేలు, రన్నరప్ జట్టుకు రూ.40 వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, వ్యక్తిగత అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే జట్లు అక్టోబర్ 31వ తేదీలోగా తమ ఎంట్రీలను సమర్పించాలని సూచించారు. జట్ల వివరాలను నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్కే సలీం, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం చిరునామాకు అందజేయాలని, వివరాలకు 9440101108 నంబరులో సంప్రదించాలని కోరారు. టోర్నమెంట్ గౌరవ చైర్మన్‌గా పాకాల దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా ఎస్కే అజీమ్, గౌరవ సలహాదారులుగా ఉడతా రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అట్లూరి శ్రీధర్, కన్వీనర్‌గా ఎస్కే సలీం, కార్యదర్శిగా ఎం. నాగార్జున, కోశాధికారిగా కుంచాల సదానందం (సిద్దు) వ్యవహరించనున్నారు. ఉపాధ్యక్షులుగా గుమ్మలూరి శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పూనెం ప్రదీప్‌కుమార్, ఆనంద్ పాల్, కుప్పాల తేజ బాధ్యతలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# సర్పంచ్ పై ఆరోపణలు అవాస్తవం

**దుమ్ముగూడెం మండల సర్పంచుల**

**సంఘం అధ్యక్షుడు**

**వెంకటేశ్వరరావు ఖండన**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 11)

దుమ్ముగూడెం మండలంనారాయణరావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పై కొందరు వాస్తవం లేని అసత్య ప్రచారం చేస్తున్నారని దుమ్ముగూడెం మండల గ్రామ పంచాయతీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారుఆదివారం లక్ష్మీ ్మనగరం మండల కేంద్రంలో సర్పంచుల సంఘం సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణపై కొందరు వ్యక్తులు కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు నారాయణరావుపేట గ్రామ పంచాయతీ సర్పంచు కల్లూరి ఆదినారాయణకు ప్రజల హృదయాలలో మంచి స్థానం ఉందని ఆయన నిస్వార్థ సేవలో ఆపదలో ఉన్న వారికి సాయం చేయడంలో గ్రామ అభివృద్ధిలో ముందుంటారని



పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆధారం లేకుండా కొందరు పని గట్టుకొని విష ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ పైనే కాదు సర్పంచులపై నిరాధారమైన నిజనిర్ధారణ లేకుండా అసత్య ప్రచారం చేస్తే సర్పంచుల సంఘం సహించబోదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారునారాయణరావుపేట సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ మాట్లాడుతూ పంచాయతీ పాలక వర్గ సభ్యులందరినీ సమానంగా చూస్తాననీ ఏ ఒక్క సభ్యునిపై ఎటువంటి భేద భావం లేదనీ గ్రామ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాలకమండలి సభ్యులకు తెలియకుండా తీర్మానాలు లేకుండా చేయలేదనీ పాలకమండలి, గ్రామసభ ఆమోదంతోనే గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నాననీ ఆయన తెలిపారు ఎటువంటి ఆధారాలు లేని ఈ విషయాన్ని భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లినట్లుగా ఆయన నన్ను మందలించినట్లుగా అబద్ధపు ఆరోపణలు రాసి వాట్సాప్ లలో ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు కంగాల నాగయ్య శ్యామల రవివర్మ పొడియం సుబ్బారావు తుర్రం నవీన్ సరియం ధనలక్ష్మి ్మ కుర్సం రవి కట్టం నాగరాజు మడకం సారక్క సోడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# బాలాత్రిపుర సుందరీ దేవిగా స్వర్ణదుర్గ అమ్మవారి దర్శనం

**విజయ విఘ్నేశ్వర**

**ఆలయంలో భక్తుల సందడి**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ స్వర్ణదుర్గ అమ్మవారు ఆదివారం రాత్రి శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మంగళవాయిద్యాలు, నిత్యార్చన, పంచామృత స్నపనం, పీఠార్చన, విశేష హోమం, చండీ హోమం నిర్వహించారు.



మధ్యాహ్నం కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, మహాలక్ష్మి, దుర్గా, చండీ సప్తశతీ పారాయణం చేపట్టారు. అరుణవర్ణంతో జపమాల, పుస్తకం ధరించి అభయ, వరద ముద్రలతో దర్శనమిచ్చే బాలాత్రిపుర సుందరి అమ్మ వారిని ఆరాధించడం వల్ల మానసిక ప్రశాంతత, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. రాత్రి మహాహారతి అనంతరం ఆలయ కార్యక్రమాలు ముగిశాయి. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ధన్వాద్ గ్రామ సమస్యల పరిష్కారానికి సింగరేణి హామీ

**జీఎం వెంకట రమణకు ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్ కృతజ్ఞతలు**

**రుద్రంపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



గ్రామంలోని దీర్ఘకాలిక సమస్యలను సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం వెంకట రమణ దృష్టికి తీసుకెళ్లగా, పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని గ్రామ ఉపసర్పంచ్ భూక్య ప్రేమ్ కుమార్ తెలిపారు. తండాలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారా నికి సింగరేణి పైపులైన్ కనెక్షన్ కల్పించాలని, సెయింట్ జోసెఫ్ పాఠశాలకు వెళ్లే మార్గంలోని ప్రమాదకర కల్వర్టును పునర్నిర్మించాలని కోరినట్లు పేర్కొన్నారు. రహదారికి ఇరువైపులా గ్రావెల్ వేయడంతో పాటు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



సమస్యలను పరిశీలించి అవసరమైన పనులు చేపడతామని హామీ ఇచ్చిన జీఎం వెంకట రమణకు, సింగరేణి అధికారులకు ప్రేమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గనుల నుంచి కార్యాలయాల వరకు సింగరేణిలో భక్తి సందడి

**శరన్నవరాత్రులతో ఆధ్యాత్మిక శోభ..**

**కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధికి ప్రత్యేక పూజలు**

**రుద్రంపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** బొగ్గు గనుల్లో నిత్యం శ్రమించే కార్మికులు, విధుల్లో నిమగ్నమయ్యే



అధికారులు ఆధ్యాత్మిక వాతావరణంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, వివిధ కార్యాలయాల్లో ఆదివారం అమ్మవారి పూజలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం సీహెచ్ వెంకటరమణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ప్రతిరోజూ పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. అమ్మవారి ఆశీస్సులతో సింగరేణి మరింత అభివృద్ధి చెందాలని, కార్మికులు, అధికారులు ఆయురారోగ్యాలతో ఉండాలని జీఎం ఆకాంక్షించారు. ఎస్ఓటు జీఎం గోవిందరావు, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, డీజీఎం సివిల్ రామకృష్ణ, మజ్జి మురళి, కమిటీ సభ్యులు సాగర్, వినయ్, చంద్రావతి, భరత్, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యదర్శిగా రామ్ ప్రతాప్

**ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించాలి**

**కమిటీని బలోపేతం చేయాలి**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**




సమాచార హక్కు చట్టాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పిలుపునిచ్చారు. కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా రామ్ ప్రతాప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయనను ఈ బాధ్యతకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామ్ ప్రతాప్ తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ జిల్లాలో కమిటీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్వరలో సదస్సులు నిర్వహించి, ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం పొందే విధానం, చట్టం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు. కాగా, కొత్తగూడెం కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి, నూతన జిల్లా కార్యదర్శి రామ్ ప్రతాప్‌కు నియామక పత్రాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పొన్నెకంటి జయకుమారి, కుప్పి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు, సామల కృష్ణవేణి, కంచం రజిత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి సన్నిధిలో శరన్నవరాత్రి శోభ

**కలశస్థాపన పూజల్లో పాల్గొన్న పాల్వంచ**

**సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురంలోని కనకదుర్గాదేవి ఆలయం పెద్దమ్మగుడిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కలశస్థాపన పూజల్లో పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్నగౌడ్, వై. వెంకటేశ్వర్లు (వై.వి.), చింతా నాగరాజు, వనమా సంపత్ కుమార్, బూసి శ్రీను, గంధం నరసింహారావు, కొండం పుల్లయ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, వసుంధర రాము, దోనేర్ శ్రీనివాసరావు, సత్తిపండు, బండపల్లి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పాత పాల్వంచలో ఘనంగా గ్యార్మీ పండుగ వేడుకలు

**మతసామరస్యానికి**

**ప్రతీకగా ప్రార్థనలు..**

**వెయ్యి మందికి అన్నదానం**

**అన్నదానాన్ని ప్రారంభించిన**

**కొత్వాల శ్రీనివాసరావు,**

**కార్పొరేటర్ విమలాదేవి దంపతులు**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** మతసామరస్యం, భక్తిశ్రద్ధల నడుమ పాత పాల్వంచ జండాల బజార్‌లో శనివారం రాత్రి గ్యార్మీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు, మత



గురువులు, ముస్లిం యువకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జండాలకు హస్తముద్రలు వేసి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జండాలను వెలిగించి, గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు హాజరయ్యారు. మత పెద్దలు, భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

**వెయ్యి మందికి అన్నదానం**

గ్యార్మీ పండుగ సందర్భంగా మతాచారాల్లో భాగంగా సుమారు వెయ్యి మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగలో భాగంగా నిర్వహించిన ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ ఖాజామియా, జానీమియా, మహమ్మద్ అలీ, మజీద్ కమిటీ ప్రతినిధులు షేక్ ఖయ్యూం, షేక్ షాకీర్, షేక్ అజ్మీత్ అలీ, షేక్ యాకూబ్, షేక్ జాకీర్ హుస్సేన్, షేక్ యాకూబ్ అలీ, షేక్ రహమత్ అలీ, షేక్ జమీర్, జండాల బజార్ యూత్ సభ్యులతో పాటు చిన్న పండు, బూసి శ్రీను, ఫరీద్, కోడూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**కనక దుర్గమ్మ ఆలయ మండపాల్లో ప్రత్యేక పూజలు..**

**అమ్మవార్ల దర్శనానికి పోటెత్తిన భక్తులు**

ఏన్కూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా..మండల కేంద్రమైన ఏన్కూరులో శ్రీ విజయదుర్గామాత..శ్రీ కనకదుర్గా దే వి అమ్మవార్ల శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.శ్రీ పరాభవ నామా సం వత్సర దక్షిణాయన పుణ్యకాలంలో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలకు శ్రీకారం చు ట్టారు.మండల కేంద్రంలోని కోదండ రామాలయం (శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం) ప్రాంగణంతో పాటు డాక్టర్ నరసయ్య ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు.మేళతా ళాలు..కోలాటాలతో అమ్మవార్ల ఊరేగింపు: ఉత్సవాల సందర్భంగా సాయినగర్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిర ము నుంచి శ్రీ కనకదుర్గాదేవి అమ్మవార్ల విగ్రహాలను పూర్ణకుంభ స్వాగతం నడుమ ప్రత్యేక ట్రాక్టర్లపై ఊరేగింపుగా తీసుకువచ్చారు.ప్రధాన కూడలి మీదుగా సాగిన ఈ ఊరేగింపులో మేళతాళాలు..మంగళవాయిద్యాలు..కోలాట నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.భక్తులు అమ్మవార్లకు జేజేలు పలుకుతూ ఊరేగింపులో



పాల్గొన్నారు.విద్యు త్ దీపాలు..మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించిన మండపాల్లో అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు.వే దమంత్రోచ్ఛరణల నడుమ విశేష పూజలు : ఉదయం ఆరు గంటల నుంచే మంగళవాయిద్యాల నడుమ తోరణ బం ధనం..సుప్రభాత సేవ..గంగా నయనం..గోపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వేద పండితు లు బ్రహ్మశ్రీ విరాట్ అయ్యా.. బ్రహ్మశ్రీ బాణాల లక్ష్మణాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ కలశ స్థా వ న..ప్రాణప్రతిష్ఠ..విఘ్నేశ్వరస్వామి వూజ..పుణ్యాహవాచనం..పంచగవ్య ప్రాశనం..పార్థివ లింగేశ్వరునికి పంచా మృతాభిషేకం..రుద్రాభిషేకం..అంకురార్పణ..కుం కుమార్చనలు..మహామంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాల ను శాస్త్రోక్తంగా నిర్వహించారు.అమ్మవారి నామస్మరణతో మార్మోగిన పురవీధులు : నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఏన్కూరులో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను



దర్శించుకున్నారు.ఖిఖిజై దుర్గ భవానిఖిఖి నినాదాలతో స్థానిక పురవీధులు మార్మోగాయి.భక్తులు భక్తి శ్రద్ధల తో ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మ వార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించా రు.ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు, ఇతర పూజా కార్యక్రమాల్లో భక్తితో పాలు పంచుకున్నారు.తొమ్మిది రోజులపాటు ప్రత్యేక అలంకరణలు..పూజలు : శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజూ అమ్మవార్లను వివిధ రూపాల్లో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిం చనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ప్రతిరోజూ అమ్మవార్లకు ప్రత్యేక అర్చనలు..నైవేద్యాలు సమర్పించ డంతో పాటు భక్తులకు దర్శన సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.దసరా పండుగ నేపథ్యంలో అమ్మవార్ల ద ర్శనంతో ఏన్కూరులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులు అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.

# 12వ సీనియర్ అంతర్రాష్ట్ర సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) ఛాంపియన్ షిప్ ప్రారంభం

వైరా టౌన్ అక్టోబర్ 11 (ప్రభాతవార్త)

స్థానిక న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 12వ సీనియర్ అంతర్రాష్ట్ర సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) ఛాంపియన్ షిప్ క్రీడలను ఖమ్మం జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీ కాపా మురళీకృష్ణ, న్యూ లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేశ్వరరావు సెపక్ తక్రా క్రీడల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ అధ్యక్షతన ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డి. సి. సి. ప్రెసిడెంట్ నూతి సత్యనారాయణ, ఏ సి పి యస్. సారంగపాణి, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కాపా చంద్రకళ, తెలంగాణ సేపక్ తక్రా అసోసియేషన్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ న్యూ లిటిల్ ఫ్లవర్ 11టి బెటాలియన్ ఎన్ సి సి క్యాడేట్ల, ఉమ్మడి 10 జిల్లాల పురుషులు, మహిళ క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ తో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యఅతిథి సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సేపక్ తక్రా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు పెరిక సురేష్ పతాకా ఆవిష్కరణ గావించి క్రీడా పోటీలను



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, ప్రత్యేక ఆహ్వానితులు మాట్లాడుతూ సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) అంతర్రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలకు వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల వేదిక అవడం వైరాకు లభించిన గౌరవమని, ఇలాంటి క్రీడలకు ప్రోత్సాహం అందించిన మీ తల్లిదండ్రులు అభినందనీయులని, అందుకు తగ్గట్టుగా ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా ప్రయత్నించి మీ తల్లిదండ్రులకు, మీ జిల్లాకు మంచి గుర్తింపు, గౌరవాన్ని తీసుకొని రావాలని మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి, అంతరాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 29 నుండి నవంబర్ 3 వరకు మధ్యప్రదేశ్ గ్వాలియర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు అంతటితో ఆగకుండా ఒలంపిక్స్ లో



పాల్గొని స్వర్ణ పథకాన్ని సాధించి భారత దేశ కీర్తి ప్రతిష్టలను దశదిశల వ్యాపించేందుకు కృషి చేయాలని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాపా మురళి కృష్ణ, సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు. పువ్వాళ దుర్గా ప్రసాద్ సుడా (సుడా) చైర్మన్, నూతి సత్యనారాయణ డి సి సి ప్రెసిడెంట్. ఎస్. సారంగపాణి ఏ సి పి, వైరా.శ్రీమతి డా. కాపా చంద్రకళ మున్సిపల్ చైర్‌పర్సన్, రాయల నాగేశ్వరరావు మాజీ గిడ్డంగుల చైర్మన్, డా. కె. శివ రామకృష్ణ హెచ్ ఓ డి, మమత మెడికల్ కాలేజ్ జనరల్ ఫిజీషియన్. పెరికా సురేష్ ప్రెసిడెంట్, తెలంగాణ సెపక్ తక్రా అసోసియేషన్. పి రామారావు ఎస్ ఐ ఆఫ్ పోలీస్, లగడపాటి ప్రభాకర్ రావు న్యూ లిటిల్ ఫ్లవర్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పెనగడప మహాలక్ష్మి ఆలయంలో ఆదిలక్ష్మి అలంకారంలో దర్శనం

రుద్రంపూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

పెనగడప గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఈరోజు అమ్మవారు ఆదిలక్ష్మి అవతారంలో భక్తులకు





దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణ దంపతులను సగౌరవంగా ఆహ్వానించారు.జీఎం దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆదిలక్ష్మి, కుమారస్వామి, దేవాలయ సేవా ట్రస్ట్ చైర్మన్ దంపతులు పాల్గొన్నారు.జీఎం దంపతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతిసారి దేవాలయానికి ఈ పుణ్య దంపతులు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆలయ కమిటీ తెలిపింది.




# ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం చేయాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి**




బోనకల్, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తూ ఉద్యమాలను ఉధృతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బోనకల్ మండలంలోని రాయన పేట గ్రామంలోని తూము ప్రకాశరావు భవన్‌లో నిర్వహించిన సీపీఐ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కుల సాధన కోసం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పార్టీ నిర్మాణం, గత కార్యక్రమాల సమీక్ష, డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న దేశవ్యాప్త బైక్ బంద్ కార్యక్రమం, పార్టీ నిధి సేకరణ, ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటర్ల నమోదు తదితర అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు కార్యాచరణ రూపొందించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బత్తినేని నీరజ, బెజవాడ రవిబాబు, సీపీఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల రామారావు, శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బైక్ దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు: ఒకరు అరెస్ట్



కొత్తగూడెంక్రైమ్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

బైక్ దొంగతనం కేసును టాస్క్ ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసులు సంయుక్తంగా ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి హోండా యూనికార్న్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు దర్యాప్తులో భాగంగా జయశంకర్ కాలనీకి చెందిన తాటి బుజ్జిబాబు ను అరెస్ట్ చేశారు. గతంలో అతనిపై కాపర్ దొంగతనం, బైక్ దొంగతనం, హత్య కేసులు నమోదయ్యాయి. జైలు నుండి విడుదలైన తర్వాత కూలి పనులు చేసుకుంటున్నా ఆదాయం సరిపోకపోవడంతో దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో తేలింది.గత ఆగస్టు 3న లక్ష్మీదేవిపల్లి బావర్చి సెంటర్ సమీపంలోని బిల్లా పాన్ షాప్ వద్ద నంబర్ ప్లేట్ లేని బైక్ ను గుర్తించి యజమానికి మద్యం తాగించి మత్తులో ఉండగా తాళం తీసుకుని ఎత్తుకెళ్లాడు. ఈ బైక్ ను అమ్మేందుకు ఈ నెల 10న తీసుకెళ్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. ఈ కేసును ఛేదించిన టాస్క్ ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసులను ఎస్పీ అభినందించారు.

# కేసీఆర్ హయాంలో ఎన్నో అద్భుతమైన పథకాలు

## మణుగూరులో బీఆర్ఎస్ దశాబ్ది ఉత్సవాల్లో మాజీ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటై దశాబ్ది పూర్తి చేసుకున్న సందర్భంగా మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సవాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ దిండిగల రాజేందర్ నాయకత్వంలో సురక్ష బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గానికి చెందిన 40 మంది తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. అనంతరం రేగా కాంతారావు మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలోనే కొత్త



జిల్లాలు, మండలాలు, పంచాయతీలు ఏర్పడి పాలన ప్రజలకు చేరువైందన్నారు. ఎన్నో అద్భుతమైన పథకాలు ప్రవే పెట్టి అమలుచేశారని అన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, గ్రామానికి సాగు, తాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. మణుగూరు ప్రజా సమస్యలు, ఇసుక లారీ వల్ల వచ్చే దుమ్ము దూళిని అరికట్టాలని, ముఖ్యం క్లీన్ మణుగూరు



సాధన కోసం ఈ నెల 12, 14 తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్ల నమోదును వేగంగా పూర్తి చేయాలి

### కార్యకర్తలే పార్టీకి ప్రాణం
### బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా
### ప్రభుత్వం తీవ్ర మొద్దు నిద్రలో ఉంది బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11:

ఖమ్మంవరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏ.రాకేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన



పినపాక నియోజకవర్గ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలే హీరోలని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాలకు పట్టభద్రుల ఓటు నమోదు ఇన్చార్జులను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఊరు గొప్ప.. పేరు దిబ్బ అనే చందంగా నేటి ప్రభుత్వ పాలన ఉందన్నారు.



రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన పూర్తిగా విఫలమైందని, యువత ఈ ప్రభుత్వంపై విసిగిపోయారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా చేసిందేమీ లేదని, ఇక మిగిలిన కాలంలోనూ చేసేది శూన్యమని మండిపడ్డారు. ఈ ఎన్నికలను తేలిగ్గా తీసుకోకుండా, పక్కా వ్యూహంతో పట్టభద్రుల ఓటు నమోదును సీరియస్‌గా చేపట్టి విజయం సాధించాలని కోరారు.




## రూ.31 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11:



పినపాక నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముం దుకు సాగుతున్నామని పినపాక ఎమ్మెల్యే, శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో రూ.31 లక్షల వ్యయంతో పూర్తయిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కూరగాయల మార్కెట్ సమీపంలోని మసీదు వద్ద రూ.6 లక్షల వ్యయంతో నిర్మించిన రంజాన్ షెడ్డును, అలాగే శివలింగాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం వద్ద రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణాలను ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అన్ని మతాలు, వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. శివలింగాపురంలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణంతో రోగులకు, చిన్నారులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటమే కాకుండా పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. నాణ్యమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల విస్తరణకు నియోజకవర్గంలో దశలవారీగా నిధులు కేటాయిస్తూ శాశ్వత పరిష్కారాలు చూపుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, వివిధ హోదాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భూమి,నీరు,వ్యవసాయ రంగ పరిరక్షణే బహుజన బతుకమ్మ లక్ష్యం

### రైతాంగానికి యువత అండగా నిలవాలి
### బహుజన బతుకమ్మ వేదికగా విమలక్క పిలుపు

అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 11:

భూమి,నీరు,వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడంతో పాటు శ్రమజీవులు, రైతులు,యువత హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని మల్లెల మడుగులో నిర్వహించిన బహుజన బతుకమ్మ వేడుకల సందర్భంగా కామ్రేడ్ విమలక్క పిలుపునిచ్చారు. మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన బహుజన బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారుల ధూమ్ ధాం తో, బతుకమ్మ పాటలకు వందలాదిగా తరలివచ్చిన మహిళల ఆటా పాట లతో సభా ప్రాంగణం హోరెత్తింది. ఈ బహుజన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బతుకమ్మలతో మొండికుంట నుండి రామాలయం మీదుగా ప్రారంభమైన ర్యాలీ మల్లెల మడుగు లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వద్దకు చేరుకుంది. కామ్రేడ్ విమలక్క అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చేరుకొని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ విమలక్క మాట్లాడుతూ బహుజన బతుకమ్మ



అనేది కేవలం పూల పండుగ మాత్రమే కాదని, శ్రమజీవుల సంస్కృతిని, మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రకృతి పరిరక్షణను చాటిచెప్పే ప్రజా ఉద్యమ వేదిక అని పేర్కొన్నారు దేశంలో యువతపై జరుగుతున్న హింస, నిర్బంధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో యువతపై జరిగినట్లు పేర్కొన్న దాడులు, నిర్బంధాల నేపథ్యంలో ఎన్నికల సంఘానికి సంబంధించిన జ్ఞానేష్ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం,యువత పరస్పరం అండగా నిలిచి తమ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. దున్నేవారికి భూమి ఉండటంతో పాటు, ఆ భూములకు సాగునీరు అందాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ సదుపాయాలు కల్పించాలని కోరారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెంది, రైతాంగం సుభిక్షంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు,

ప్రజా వనరులు ప్రైవేటీకరణకు గురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భూమి, నీరు వంటి సహజ వనరులను కాపాడుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ బాధ్యతను యువత ప్రధానంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన బతుకమ్మను శ్రమజీవుల పండుగగా, బహుజనుల పండుగగా, ఆడబిడ్డల పండుగగా అభివర్ణించారు. నవధాన్యాల సంస్కృతిని ప్రతిబింబిస్తూ ప్రకృతిని గౌరవించే ఈ పండుగను కులమతాలకు అతీతంగా లౌకిక స్ఫూర్తితో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రకృతి సహజంగా లభించే పూలతో బతుకమ్మను పేర్చి ఆడుకునే సంప్రదాయంలో కులం, మతం, అంటరానితనం వంటి విభజనలకు తావుండకూడదని అన్నారు. బతుకమ్మా.. నువ్వు బతికి



మమ్మల్ని బతికించు అనే సందేశంతో ప్రకృతిని, జీవనాధారాలను పరిరక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. బహుజన బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఉద్యమాభివందనాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకాళ్ళ సమ్మయ్య, ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి రాష్ట్ర నాయకురాలు అరుణక్క, మొండికుంట సర్పంచ్ మద్ది సంధ్య, మల్లెల మడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, ఉపసర్పంచ్ గాడిద మహేష్, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, పిటట్యూ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, భిక్షంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోడి అమరేందర్, మద్ది మల్లారెడ్డి, కందుల కృష్ణార్జున రావు, కాంగ్రెస్ నాయకులు తూము పెద్ద వీర రాఘవులు, గాదె వెంకట రెడ్డి, వేములపల్లి రమేష్, సీపీఐ నాయకులు కమటం వెంకటేశ్వర రావు, వెల్పుల మల్లికార్జున్, సీపీఎం నాయకులు సర్గం బాల సర్వయ్య, దండి రాములు, గొడుగు వెంకన్న, స్వర్గం రాఘవులు, ప్రముఖ వ్యాపారవేత్త దోసపాటి పిచ్చేశ్వర రావు, అరుణోదయ మాల్సూర్, బుల్లెట్ వెంకన్న, లలితక్క, రాజేష్, రాష్ట్ర కార్యదర్శి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కే ఓసి లో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**టేకులపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

కోయగూడెం ఓసి లో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు సెక్యూరిటీ చెక్ పోస్ట్ ను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళ జనరల్ అసిస్టెంట్ ల పనితీరు పరిశీలించారు చెక్ పోస్ట్ లో లారీల రాకపోకలు సంబంధించిన వివరాలు నమోదు డ్రైవర్ల పేరు డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు లారీ నెంబర్లు కంప్యూటర్ సిస్టంలో వివరాలను నమోదు చేసిన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు బ్రీత్ ఎనలైజర్ ద్వారా



డ్రైవర్లను పరీక్షించిన అనంతరమే లారీలను లోపల అనుమతించాలని లోడ్ తో వచ్చే లారీ బొగ్గు పరిమాణం బరువు ఇతర వివరాలు తనిఖీ చేసి వినిపిస్తున్న విధానాన్ని సమీక్షించారు మహిళా సిబ్బంది అనంతరం కోయగూడెం ప్రాంతంలోని ఫీడ్ 3 ప్రదేశాన్ని సందర్శించి టెండర్ ప్రక్రియను వాటికి సంబంధించిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కె ఓ సి అధికారులు సిబ్బంది సెక్యూరిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి సౌందర్యం..ఔషధ పరిమళం

**పసుపు కుంకుమల శోభ.**

**.అడవి పూలకు అరుదైన గౌరవం.**

**బతుకమ్మ అమరిక వెనక**

**పర్యావరణ విజ్ఞానం.**

**పూల పరవళ్లు..ప్రారంభమైన**

**సంబరాలు.**

**ఏన్కూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

:వర్షాకాలం వీడుకోలు చెప్పి..శర ద్రుతువు ఆ ం ం బ వ ు య ే ు ృ వేళ..అడవులు..చెరువుగట్లు.వస్త్రాలంకారం చేసుకున్నట్లు వివిధ రకాల అడవి పూలతో వికసిస్తాయి.సాధారణంగా పూజలలో స్థానిక తోటల్లో పెరిగే గులాబీలు..మల్లెలు..జా జులకు ప్రాధాన్యం ఉన్నప్పటికీ..బతుకమ్మ పండుగలో మాత్రం ప్రకృతి ప్రసాదించిన అడవి పూలకే అగ్ర తాంబూలం లభిస్తుంది..తంగేడు పువ్వులతో..గునుగు వర్ణాల సిరులతో తెలంగాణ పల్లెలు ముస్తాబు అయినవేళ..ప్రకృతి ప్రసా దించిన అడవి పూలే..బతుకమ్మకు ప్రాణం పోస్తున్నాయి.కేవలం కంటికి ఇంపుగా ఉండే అందమే కాకుండా..చెరు వుల్లోని నీటిని శుద్ధి చేసే అద్భుతమైన క్రిమిసంహారక గుణాలు..ఔషధ విలువలు..ఈ పూలల్లో దాగి ఉన్నాయి.తం గేడు..గునుగు..గుమ్మడి మొదలైన రకరకాల అడవి పూలను కూర్చి..రేఖా గణిత పద్ధతిలో పిరమిడ్ ఆకారంలో బ తుకమ్మలను తీర్చిదిద్దడం వెనక మన పూర్వీకుల అద్భుతమైన పర్యావరణ..వైజ్ఞానిక పరిజ్ఞానము ఇమిడి ఉంది. తెలంగాణ సాంస్క ృతిక జీవన విధానానికి..ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ పూల అమరిక విశేషాలపై ప్రత్యే క కథనం.. ..పూల ప్రాధాన్యము..ప్రకృతివర్గీకరణ :..బతుకమ్మ పేర్చటంలో వర్షఋతువు ముగింపులో లభించే ఏడు నుంచి తొమ్మిది రకాల అరుదైన అడవి మరియు తోటపూలను ఉపయోగిస్తారు. తంగేడు : తెలంగాణ రాష్ట్ర



పుష్పమైన తంగేడు బంగారు పసుపు వరణంలో మెరుస్తూ..బతుకమ్మ అడుగు భా గములోనూ..మధ్యలోనూ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. గునుగు : పిరమిడ్ ఆకారాన్ని క్రమబద్ధీకరించడానికి ఈ పూలకాడలు ఎంతగానో ఉపయోగపడతాయి.లేత పింకు..ముదురు ఎరుపు..తెల్లటి రంగులలో ఉండే గునుగు పూలకు రంగులు కూడా అద్ది పేర్చుతారు. గుమ్మడి పూలు : బతుకమ్మ శిఖరాగ్రాన (అగ్రభాగంలో) ఉంచే పసుపు గుమ్మడి పువ్వు లక్ష్మీదేవికి సమృద్ధికి సం కేతం. కత్రిన/ గడ్డి పూలు : అమరికను స్థిరంగా ఉంచేందుకు పూల మధ్య ఖాళీలను నింపేందుకు పల్లెల్లో సహజ సి ద్ధంగా దొరికే ఈ గడ్డి పూలను ఉపయోగిస్తారు. బంతి / చామంతి: నిండుదనాన్ని..రంగులు వైవిధ్యాన్ని.. సువాసనను ఇస్తూ పిరమిడ్ పొరలలో సౌందర్యా న్ని పెంచుతాయి. ..ఔషధ గుణాలు.. నీటి శుద్ధికరణ వైజ్ఞానిక కోణం....బతుకమ్మ పండుగ కేవలం ఆధ్యాత్మికమైనది మాత్రమే కాదు.. పర్యావరణ పరిరక్షణకు..జల వనరుల శుద్ధికరణకు ముడిపడి ఉన్న అద్భుత వైజ్ఞానిక ప్రక్రియ. ..క్రిమి సంహారక శక్తి :..తంగేడు..గునుగు..గుమ్మడి..బంతిపూలతో ఆల్కలాయిడ్లు..ఆంటీ బ్యాక్టీరియల్..ఆంటీ ఫం గల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. జలశుద్ధి : తొమ్మిది రోజులు పాటు పూజించిన బతుకమ్మలను చివరి రోజున చెరువులు..నదులు..కాలువల్లో ని మజ్జనం



చేస్తారు.వర్షాకాలం ముగిసాక నిల్వ ఉండే జల వనరులలో నీటి నాచు..సూక్ష్మ జీవులు..చేరడం సహజం. ఈ పూలు నీటిలో నానడం వల్ల వాటిలోని మూలిక గుణాలు నీటిలో కలిసి నీటిని క్రిమిరహితంగా మారుస్తాయి. చేపలకు ఆహారం : పసుపు గౌరమ్మ మరియు సహజసిద్ధమైన పూల రసాయనాలు నీటి జీవజలానికి..చేపల కు ఎలాంటి హాని కలిగించకుండా మంచి ఆహారంగా ఉపయోగపడతాయి. పిరమిడ్ నిర్మాణం..రేఖాగణిత శైలి : బతుకమ్మ పేర్చడం అనేది ఒక విశిష్టమైన కళాత్మక మరియు ఇంజనీరిం గ్ నైపుణ్యం. రేఖా గణిత నిర్మాణం : ఇత్తడి లేదా రాగి తాంబూలంలో (సిబ్బి) ఇనుప లేదా వెదురు చట్రం ఆధారంగా వృత్తా కారంలో పూలను అమర్చుకుంటూ పైకి వెళ్లే కొద్దీ..వ్యాసాన్ని తగ్గిస్తూ గోపురం..పిరమిడ్ ఆకారంలో పేరుస్తారు. భార సమతుల్యత : తేలికపాటి గునుగు పూలను..బలమైన తంగేడు పూలను ప్రత్యామ్నాయ పొరలుగా అ మర్చడం వల్ల బతుకమ్మ ఎంత ఎత్తు పేర్చినా కూలిపోకుండా స్థిరంగా ఉంటుంది. పసుపు గౌరమ్మ : బతుకమ్మ అగ్రభాగాన గుమ్మడి పువ్వు ఉంచి ..దానిపై పసుపుతో చేసిన గౌరమ్మను నిలిపి కుంకుమ..అక్షంతలతో అలంకరిస్తారు.ఈవిధంగా ప్రకృతి అందించే పూలలోని ఔషధ గుణాలను ఆరాధిస్తూ..పర్యా వరణంతో మమేకమయ్యే అమూల్యమైన సందేశాన్ని బతుకమ్మ తొలి రోజు పండుగ మనకు అందిస్తుంది.

# భక్తి పారవశ్యంలో పస్రా రామాలయం.

**బాల త్రిపుర సుందరిగా దుర్గమ్మ దర్శనం!**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:**

దుర్గమ్మ నామస్మరణతో పస్రా నాగారం రామాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దుర్గామాత వేడుకలను పురస్కరించుకుని రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారి డింగిరి రంగాచార్య లు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

**బాల త్రిపుర సుందరి అవతారం..**

**బాల్యంలోనే పరాశక్తి వైభవం!**

బాల త్రిపుర సుందరి అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి బాలరూపంగా భక్తులు ఆరాధించే పరాశక్తి స్వరూపం. బాల్యం అంటే నిర్మలత్వం, పవిత్రత, కల్మషం లేని మనసుకు ప్రతీక. ఈ బాలరూపంలో అమ్మవారు జ్ఞానానికి, శక్తికి, కరుణకు ప్రతిరూపంగా కొలువుదీరుతారని ఆధ్యాత్మిక విశ్వాసం. బాల త్రిపుర సుందరి రూపాన్ని దర్శించుకోవడం ద్వారా అమ్మవారి అనుగ్రహం, ఐశ్వర్యం, సుఖశాంతులు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. అమ్మవారి ఈ అవతారం భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని, మనశ్శాంతిని అందించే విశిష్ట రూపంగా భావిస్తారు.

**వేదమంత్రాల నడుమ హోమం.. భక్తులకు తీర్థప్రసాదాలు**

రామాలయం పూజారి డింగిరి రంగాచార్యులు శాస్త్రోక్తంగా హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల త్రిపుర సుందరి అమ్మవారి అవతార విశిష్టతను, ఆరాధనలోని ఆధ్యాత్మిక ప్రాధాన్యతను భక్తులకు వివరించారు.




# బోడు పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ





**టేకులపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం బోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించిన ఇల్లందు డి.ఎస్.పి వెంకన్న బాబు పోలీస్ స్టేషన్లోని రికార్డులు పరిసరాలు భద్రతా ఏర్పాట్లు సిబ్బంది విధి నిర్వహణకు పరిశీలించారు టీజీఎస్పి సిబ్బంది విధులు గార్డ్ నిర్వహణను తనిఖీ చేయడంతో పాటు పోలీస్ సిబ్బంది కిట్లను పరిశీలించారు సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో పాటు నేరాలు నియంత్రణ శాంతిభద్రత పరీక్షల్లో అప్రమత్తంగా బాధ్యతయుక్తంగా వ్యవహరించాలని సూచించారు సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల బ్రహ్మండంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సైబర్ నేరాల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గంజాయి మాదిగ ద్రవ్యాల పై ఉక్కు పాదం మోపాలి అన్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ బోడు ఎస్సై రాజమోళి ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 24 ఏరియాలో ఘనంగా ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు....



**ఇల్లందు,అక్టోబర్11, ప్రభాతవార్త:**

పట్టణంలోని 24 ఏరియాలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్స వాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్స వాల సందర్భంగా



దుర్గాదేవి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల అవతారాలతో దర్శనం ఇవ్వనున్నారు అందులో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకి దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**శ్రీ గజలక్ష్మి దేవి**

**అవతారంలో వాసవి అమ్మవారు**



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఆదివారం దసరా సందర్భంగా జరుపుకునే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలో వాసవి దేవాలయంలో, రామాలయం గుడి వద్ద, గౌడ బజార్లో, కోనేటిబజార్లో, నందమూరి కాలనీలో, భద్రాచలం రోడ్‌లో అదే విధంగా మండలంలోని రంగాపురం కాలనీ నారంవారిగూడెం శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో, గుర్రాలచెరువు సమీపంలో గల దేవాలయం వద్ద మండపాలను ఏర్పాటు చేసి అమ్మవార్లను ప్రతిష్ఠించారు.

**శ్రీ గజలక్ష్మి గా వాసవి అమ్మవారు:**

స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 51వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు అమ్మవారు భక్తులకు శ్రీ గజ లక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వీటితో పాటు గణపతిపూజ, పుణ్యాహవాచనము. కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు, చిన్నారులు, యువతులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు. అనంతరం వాటిని ఊరేగింపుగా తీసుకువెళ్ళి చెరువులో నిమజ్జనం చేశారు.

# ఓటు హక్కు తొలగింపుపై సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆగ్రహం

**సీఈసీ రాజీనామా చేయాలి..**

**తొలగించిన ఓటర్లను**

**పునరుద్ధరించాలి**



**రుద్రంపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాలని, ఎస్ఐఆర్ (సార్) ప్రక్రియ పేరుతో ఓటర్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరపాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఓటర్ల తొలగింపునకు బాధ్యత వహించాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి పౌరుడి గొంతుకను వినిపించే అత్యంత కీలకమైన హక్కు అని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనలో ప్రజల హక్కులకు విశేష ప్రాధాన్యం కల్పించారని గుర్తుచేశారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో 13 కోట్ల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓటర్లను తొలగించారంటూ సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఖ్యపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడితే, వారికి నోటీసులు ఇచ్చి తగిన అవకాశం కల్పిస్తూ ఓటరు జాబితాలో తిరిగి పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంశంపై స్పందించి, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం ట్రెజరర్ జిమ్మిడి మల్లేష్, సెంట్రల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పొన్నగంటి అంకుష్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సభ్యులు కే. మనీష్ విక్టర్, చెరుపెల్లి నాగరాజు, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సూరజ్, అశోక్ రాజేష్ శ్రీను మోహన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**తొలిరోజు బాలా త్రిపుర సుందరీ దేవి**

**అలంకారంలో అమ్మవారి దర్శనం**

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గాంధీ బొమ్మ సెంటర్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 13వ తేదీన అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ ఉత్సవాల నిర్వహణలో దారా ప్రసాద్, పసుమర్తి సత్యనారాయణ, సాయిరాం, సాయి, నాగ రాంబాబు, మల్లికార్జునరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొంటున్నారు.

## నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ సన్నాహక సమావేశం

**దమ్మపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి బిఆరఎస్పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దమ్మపేట వినాయక ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జ్ ఉప్పల వెంకట రమణ, ఏనుగుల రాకేష్ రెడ్డి గారు అతిథులుగా హాజరు కాగా మెచ్చా మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చెయ్యాలని, ప్రతి నాయకుడు, కార్యకర్త పట్టుదలతో కృషి చేసి డిగ్రీ పూర్తి చేసిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని అన్నారు. ఈ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఏనుగుల వెంకట రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని, ఎక్కడ చూసినా ఒకటే మాట స్పష్టంగా చెప్తున్నారని, మళ్ళీ కెసిఆర్ రావాలని వారు చర్చించుకుంటున్నట్టు అన్నారు. రాకేష్ రెడ్డి లాంటి మేధావులు గెలిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. మాజీ మండల అధ్యక్షులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మరణం తర్వాతా మరిచిపోని స్నేహం

**స్నేహితుడి దశదిన కర్మను తామై**

**నిర్వహించిన మిత్రులు!**

**స్నేహానికి నిలువెత్తు నిదర్శనం..**

**స్నేహితుల ఔదార్యంపై డీఎస్పీ**

**ఆదినారాయణ ప్రశంసలు**

**హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను**

**కాపాడుకోండి: డీఎస్పీ**



**సుజాతనగర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** స్నేహం అంటే కేవలం కలిసి తిరగడం, సంతోషాలను పంచుకోవడమే కాదు.. ఆపదలో అండగా నిలవడం, ఆత్మీయుడు దూరమైనా అతడి కుటుంబానికి తోడుగా నిలవడమని నిరూపించారు ఆ స్నేహితులు. తమ మిత్రుడు రూంకు సత్యనారాయణ మరణంతో విషాదంలో మునిగిన స్నేహితులు.. ఆయన దశదిన కర్మను తామే ముందుండి నిర్వహించి మానవత్వానికి, నిజమైన స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం వేపలగడ్డకు చెందిన రూంకు సత్యనారాయణ ఇటీవల ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. ఆయన ఆకస్మిక మరణం స్నేహితులను తీవ్ర విషాదంలో ముంచింది. తమతో కలిసి మెలిసి ఉన్న మిత్రుడు ఇక లేడనే బాధను దిగమింగుకుంటూ, ఆయనకు ఆత్మీయ నివాళులర్పించడంతోపాటు దశదిన కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకుని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణతో పాటు పలువురు సీఐలు, ఎస్ఐలు హాజరయ్యారు. తొలుత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. సత్యనారాయణ స్నేహితులు చూపిన ఆప్యాయత, బాధ్యతాభావం అభినందనీయమన్నారు. స్నేహితుడు మరణించిన తర్వాత కూడా అతడి పట్ల ప్రేమను చాటుకుంటూ, దశదిన కార్యక్రమాన్ని నిర్వహించడం నిజమైన స్నేహానికి అర్థమని కొనియాడారు. కష్టసమయాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే స్నేహానికి అసలైన నిర్వచనమని పేర్కొన్నారు.

**హెల్మెట్‌తోనే ప్రాణరక్షణ..**

రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ ఆదినారాయణ సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాల మీదకు తెస్తుందని హెచ్చరించారు. సత్యనారాయణ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. అనంతరం సత్యనారాయణ తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను డీఎస్పీ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ జితేందర్, టూటౌన్ సీఐ ఖాసిం, త్రీటౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్‌బీ సీఐ రాయల వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ గద్దం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**కారేపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సింగరేణి మండల వ్యాప్తంగా ఆదివారం ఆలయాల్లో విజయదశమి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాదారం రామాలయం కారేపల్లి విజయ విఘ్నేశ్వర శివాలయాల్లో లో పరిసరాలు భక్తి వాతావరణంతో కళకళలాడాయి. గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు.



మహిళలు, పెద్దలు, పిల్లలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. గ్రామస్తులు, దాతలు తమ వంతు సహకారం అందించడంతో ఉత్సవాలు సజావుగా కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని, పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సంప్రదాయాల పరిరక్షణకుదోహదపడుతున్నాయి. గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు కలిసికట్టుగా వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయదశమి నవరాత్రి మహోత్సవాలు, బతుకమ్మ సంబరాలతో కారేపల్లి మాదారం పేరుపల్లి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు, గ్రామస్తుల సందడితో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.




## మహిళలకు కోలాటం కర్రలను వితరణగా అందజేసిన వెగ్గలం



**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొంటున్న మహిళలకు మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన వెగ్గలం సత్యనారాయణ ఆది వారం కోలాటం కర్రలను



వితరణగా అందజేశారు. ఎన్టీఆర్, ఇందిరా గాంధీ, గ్రామపంచాయతీ కార్యాలయం, రామకృష్ణాపురం అభయాంజనేయ స్వామి ఆలయం, కామేపల్లి శివాలయం వీధి, గోపాలపురం,కామేపల్లి కాలనీలో మొత్తం 7 సెంటర్లలో బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న మహిళలకు కోలాటం కర్రలను వితరణగా అందజేశారు. స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, అజ్మీర రాజు నాయక్,మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, మహిళలు, యువజనులు కన్నమాల రాంబాబు, కామా వెంకన్న, కన్నమాల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల వాసికి ఆప్టోమెట్రీ లో గోల్డ్ మెడల్

## కష్టాలు అధికమించి కంటి వైద్య నిపుణుడు

**కారేపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సింగరేణి మండలవాసి కారేపల్లి గ్రామానికి చెందిన యువకుడు అఖీల్ ఖాన్ బీఎస్సీ ఆప్టోమెట్రీ లో గోల్డ్ మెడల్ సాధించారు. డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడకు అనుబంధమైన రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో శనివారం జరిగిన గ్రాడ్యుయేషన్ డే లో ఆప్టోమెట్రిస్ట్ (కంటి విద్యా నిపుణుడు) గా ఉత్తమ ప్రతిభ చూపి ప్రముఖుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. చదువులో చిన్నతనం నుండి చురుకుగా ఉండే మహమ్మద్






అఖిల్ ఉల్లా ఖాన్ జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో ఉచిత సీటు పొంది తన గ్రాడ్యుయేషన్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. కష్టాలు దాటి కంటి వైద్య నిపుణుడయ్యాడు కుమారుడికి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న తండ్రి మహమ్మద్ ఖలీల్ ఉల్లా ఖాన్ తీవ్రమైన రోడ్డు ప్రమాదానికి గురైనాడు. తల్లి రషీద కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయకుంటే ఉండలేని పరిస్థితి. ఇంతటి తీవ్ర ఇబ్బందుల్లోనూ తన తల్లిదండ్రులను కాపాడుకుంటూ, చెల్లెలైన రీషా బాధ్యతలను చూసుకుంటూ, మరోవైపు చదువును విజయవంతంగా పూర్తి చేసిన అఖీల్ ఖాన్ ఈ ఘనత సాధించారు. చదువులలో గోల్డ్ మెడల్ సాధించిన అఖీల్ ఖాన్ కంటి వైద్య నిపుణుడిగా మేము సమాజానికి గొప్ప సేవలను అందించాలని తమ కోరికని తల్లిదండ్రులు ఖలిలుల్లా ఖాన్ రసీదా లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

## బీఆర్ఎస్ నాయకుడు లకావత్ గిరిబాబు

**వైరా టౌన్ అక్టోబర్ 11 (ప్రభాతవార్త)**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లకావత్ గిరిబాబు మాట్లాడుతూ. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని



అందించి, ఓటరు నమోదు ప్రక్రియకు అవసరమైన సహకారం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని అర్హులైన పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీ ఎన్నికలు కీలకమని పేర్కొంటూ, అర్హులైన సూచించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు తమ పరిధిలోని పట్టభద్రులను సమన్వయం చేసుకుంటూ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని కోరారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టభద్రులు తమ వివరాలను ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చావలమడుగు రామ్మూర్తి, గుండెపూడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, పురన్యపురవు రామకృష్ణ, బూడిపూడి ప్రభాకర్, ఇల్లంగి తిరుపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పట్టు వస్త్రాలు సమర్పణ



**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా దుర్గామాతకు మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన వెగ్గలం సత్యనారాయణ ఆది వారం పట్టు వస్త్రాలను ఉత్సవాల నిర్వాహకులకు అందజేశారు. స్థానిక ఎంపీ సెంటర్ లోని దుర్గామాతకు 12 రోజులు గాను 12 పట్టు వస్త్రాలను సత్యనారాయ ణ అందజేయడం జరిగింది. దీంతో నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించిన సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కామేపల్లి లో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## బాలత్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారి దర్శనం

**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కామేపల్లి లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శ్రీ హరిహర గురు మందిరం,ఎంపీ సెంటర్ లో, రామకృష్ణాపురం అభయాంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నమండపాలలో దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజున బాలా త్రిపుర



సుందరి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలు నిర్వహించటంతో పాటు కుంకుమ పూజ హోమాలు నిర్వహించారు. అవధానాలు ఈ శరన్నవరాత్రి ఉత్సవాల విశిష్టతను వివరిస్తుండగా భక్తులు దేవి నామస్మరణతో మందిర ప్రాంగణాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, మహంకాళి రామ నర్సయ్య, దమ్మాలపాటి శివాజీ, నాగభూషణరావు, నాగుబండి హనుమంతరావు, కేశగాని నాగయ్య, కర్లపాటి రాజేంద్రప్రసాద్, గాదె సత్యనారాయణ, డాక్టర్ పూజల శివకృష్ణ, సతీష్, తోటరాము, మనోజ్ కుమార్, రవికుమార్, స్వర్ణ కుమార్, సతీష్, రాజేష్, సాయి కుమార్, కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తంలో సీఎం ప్రసంగం

**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల రైతు వేదికలలో సోమవారం ఉదయం 10 గంటల నుండి రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి ఆదివారం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న యాసంగి సీజన్‌కు పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ, అనువైన పంటల ఎంపిక, పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ విగ్రహం ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క జీవిత విశేషాలు అందరికీ ఆదర్శవంతంగా ఉండాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్



మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, కమిషనర్ కె నరసింహం, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపీఎస్, చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కౌన్సిలర్స్ మట్ట దేవజ్యోతి, ఇరువాడ అపర్ణ నాగభూషణం, సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య,మండల పట్టణ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నారావు, రిటైర్డ్ ఎస్సీ పద్మారావు పద్మశాలి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమలపాషా, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




## జూనియర్ ఖో ఖో ఖమ్మం జిల్లా జట్ల ఎంపికలు

**కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాత వార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి 70 మంది బాలికలు, 150 మంది బాలురు, 30 మంది న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించిన జూనియర్ ఖో ఖో ఖమ్మం జిల్లా జట్ల పోటీలు, ఎంపికలలో పాల్గొని విజయవంతంగా నిర్వహించి వచ్చిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచిన 15 మంది బాలురను 15 మంది బాలికలను ఎంపిక చేసి ఈనెల 15వ తారీకు నుండి 17 వ తారీకు వరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో ఖో పోటీలు సరూర్నగర్ ఇండోర్ స్టేడియం హైదరాబాద్ నందు నిర్వహించబడు చున్నవి. ఈ పోటీలలో పాల్గొనటానికి వచ్చినటువంటి క్రీడాకారులు అందరు కూడా ను 250 మంది, బాలికలు మరియు బాలురకు ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మువ్వా విజయబాబు, కాటేపల్లి కిరణ్ వచ్చినటువంటి క్రీడాకారులకు ఉచిత భోజన వసతి, మినరల్ వాటర్ అందించటం జరిగినది. అలాగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జ ట్లకు క్రీడాకారులకు ప్లేయింగ్ కిట్టు కూడా అందించటం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీర రాఘవయ్య. ఉపాధ్యక్షుడు ఎస్ రామారావు, మహిళా ప్రతి నదులు రమాదేవి,.తులసి,.త్రివేణి, అసోసియేషన్ బాధ్యులు ఎస్ ప్రసాద్, సమ్మయ్య, సురేష్, భద్రం, సాంబశివరెడ్డి,సైదులు, రవి, వసంతరావు, తోడ్పాటును అందించి విజయవంతం చేశారు.



## టీచర్స్ ప్రీమియర్ లీగ్ విజేతగా భద్రాద్రి కొత్తగూడెం

### రన్నరప్‌గా సూర్యాపేట జట్టు..

### ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి టోర్నమెంట్

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



తెలంగాణ టీచర్స్ ప్రీమియర్ లీగ్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్–3 ఘనంగా ముగిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో ఎనిమిది జిల్లాలకు చెందిన ఉపాధ్యాయ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. టోర్నమెంట్‌లో భద్రాద్రి కొత్తగూడెం జట్టు విజేతగా నిలవగా, సూర్యాపేట జట్టు రన్నరప్‌గా నిలిచింది. టోర్నమెంట్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి చెందిన ఏసీజీఈ ఎస్. మాధవరావు ప్రారంభించారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యామిని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ బి.ఎన్. జీవన్ కుమార్ విజేతలకు, రన్నరప్ జట్టుకు బహుమతులు అందజేశారు. దమ్మపేట ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించిన డాక్టర్ జీవన్ కుమార్‌కు ప్రభుత్వ ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవం, అభిమానంతో ఈ టోర్నమెంట్‌కు స్పాన్సర్‌గా సహకరించారు. ఇందుకు నిర్వాహక బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోపాటు ఉపాధ్యాయుల మధ్య స్నేహభావం, ఐక్యత, జట్టు స్ఫూర్తిని బలోపేతం చేస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ఎనిమిది జిల్లాల క్రీడాకారులు, స్పాన్సర్లు, అధికారులు, నిర్వాహకులకు తెలంగాణ టీచర్స్ ప్రీమియర్ లీగ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల బృందం ధన్యవాదాలు తెలిపింది.

## కోతులను నివారించడానికి ప్రత్యేక ప్రణాళిక చేపట్టండి

**కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



కల్లూరు లోని పోలీస్ స్టేషన్ వెనుక బజారులో గృహాలు ముందు కోతుల గుంపు తో సంచరిస్తూ లోనికి పోకుండా, బయటకు రాకుండా గృహస్తులను ముప్పతిప్పలు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గృహస్తులు మున్సిపాలిటీ పాలకవర్గం ఆలోచించి ఆలకించి కోతులను నివారించడానికి ప్రత్యేక ప్రణాళికను చేపట్టాలని మున్సిపాలిటీ ప్రజలు పాలకవర్గాన్ని, అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బర్రె జాన్ పుల్లయ్య పెద్దకర్మకు హాజరైన మట్టా దయానంద్

**కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాత వార్త**



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో ఆదివారం జరిగిన బర్రె జాన్ పుల్లయ్య దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై పుల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, పసుమర్తి చందర్రావు, ఆళ్లకుంట నరసింహారావు, బర్రె భారతి రాజా, విజయ దాసు, కుక్క వేలాద్రి, లింగనబోయిన పుల్లారావు, ఇనపనూరి ముత్తయ్య, తూము నరసింహారావు, కొమ్మినేని శ్రీను కొమ్మినేని రమేష్. నెల్లూరు జగదీష్, దుగ్గిరాల సీతారాములు తదితర నాయకులు ఉన్నారు.

# సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేయండి

### అధ్యయన తరగతుల్లోమాస్ లైన్

### రాష్ట్ర కార్యదర్శి రంగారావు

**సత్తుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేసినప్పుడే సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపగలమని సీపీఐ ( ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సత్తుపల్లిలో మూడు రోజులు పాటు జరిగే రాష్ట్ర రాజకీయ శిక్షణాతరగతులసందర్భంగా ఆదివారం మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరించిప్రారంభించారుఈ సందర్భంగా పోటు రంగారావు తత్వశాస్త్రం అంశంపై మాట్లాడుతూ సమాజంలోని అసమానతలన రూపుమాపేదిమార్క్సిజం మాత్రమేనన్నారు. దోపిడీ పీడనలేని వ్యవస్థ కోసం పోరాడే కమ్యూనిస్టులు సమాజంలోనివైరుధ్యాలను మార్క్సిస్టు దృక్కోణంలో పరిశీలించాలన్నారు. మార్క్సిజం పిడివాదం కాదని అదొక సామాజిక శాస్త్రమనికొనియాడారు. ఆయా దేశాల కాలమాన




పరిస్థితులకు మార్క్సిజాన్ని అనువర్తింపజేయాలన్నారు. సిద్ధాంతాన్ని ఆచరణతో సరి చూసుకోవాలని మార్క్సిస్టు మహోపాధ్యాయులు మార్క్స్, ఎంగెల్స్, లెనిన్,స్టాలిన్ ,మావో అభిప్రాయ పడ్డారని పోటు రంగారావు తెలిపారు. కార్యకర్తలు సైద్ధాంతికకంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని, జ్ఞానాన్ని పెంచుకోవాలనిపిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర నాయకురాలు ఎస్ ఎల్ పద్మ సరకు, శ్రమ, అదనపు విలువఅంశం మీద బోధించారు. తరగతులను ప్రారంభించిన మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి, గోకినేపల్లి వెంకటేశ్వర రావు, కె. రమ ,గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పై నమ్మకం లేదని, రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పెట్లోకి తీసుకొని ఫాసిజంవైపు అడుగులేస్తుంద న్నారు. అసంతృప్తితో ఉన్న విద్యార్థులు యువత తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని అభిప్రాయపడ్డారు. హిందూ మత సెంటిమెంటుతో దేశ వనరులను కార్పొరేట్ వర్గాలకుకట్టబెడుతుందన్నారు. ఎన్నికల వ్యవస్థను ధ్వంసం చేయడానికి ఓటరు జాబితా సమగ్ర సవరణ పేరుతో 13 కోట్ల మంది ఓట్లనుతొలగించిందన్నారు. ఈ తరగతులకు మాస్ లైన్ రాష్ట్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, ముద్దా బిక్షం, ఎస్ కె గౌస్, ఆవుల అశోక్, అమర్లపూడి రాము, కె రవి, జి. లలిత, కె .కల్పన, జి. ప్రభాకర్, గంటా శ్రీనివాసరావు, బీరెల్లి లాజర్, కాటినేని శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్, తాటి రాజు, కె. పుల్లారావు, ఒగ్గు నాగిరెడ్డి, కొర్సా వెంకటేష్, జె .మాల్యాద్రి, పరిమళ, కందిమళ్ల నాగ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## నియోజకవర్గ ఇంచార్జీల నియామకం

### ఓటర్ నమోదును వేగవంతం చేయాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం అక్టోబర్ 11, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా జిల్లా లోని నియోజక వర్గాల వారీగా ఇన్చార్జిలను నిర్మించడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నియోజక వర్గ ఇంచార్జి గా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జీగా టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మధిర నియోజకవర్గ ఇంచార్జిగా శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ ఇంచార్జిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జిగా శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీ నారాయణ లను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ఇంచార్జిలు అందరు తక్షణమే నియోజకవర్గం లోని మండలాలలో మండలంను యూనిట్ తీసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

# ఎల్‌నినో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రైతులు రెండో పంట వేసి ఇబ్బంది పడొద్దు**
**యూనిట్‌కు రూ.15 చెల్లించినా విద్యుత్తు దొరకని పరిస్థితి**
**తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శతవిధాల కృషి**
**భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు ప్రణాళిక**
**కేంద్రాన్ని కలిసి తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ కోరతాం**
**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**
**కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**కూసుమంచి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త ) :**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర జల వనరుల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఇప్పటికే రైతులు సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండో పంట వేసి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం కూసుమంచి మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఐటీడీఏ నిధులు రూ.1.63 కోట్లతోమంగలితండా-దుబ్బతండా మధ్య



నిర్మించనున్న బీటీ రహదారి పనులకు, జుజ్జుల్ రావుపేటలో రూ.45 లక్షలతో చేపట్టనున్న ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. మంగలితండాలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అలాగే.. హటియాతండాలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ బదావత్ వీరన్న తండ్రి బాషా కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల శ్రీకార సభల్లో మంత్రి ప్రసంగించారు. రూ.15 పెట్టినా విద్యుత్తు దొరకడం లేదుగతంలో యూనిట్ విద్యుత్తు



రూ.7, రూ.8కు లభించేదని, ప్రస్తుతం విద్యుత్తు కొరత తీవ్రంగా ఉందని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. యూనిట్‌కు రూ.15 చెల్లించి కొనుగోలు చేయాలన్నా దేశంలో విద్యుత్తు లభించని పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలు క్రమంగా పడిపోతున్న నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెండో పంట సాగు వద్దు..ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రైతులు రెండో పంట సాగు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రెండో పంట వేసి, నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని, ప్రభుత్వ సూచనలను పాటించాలని కోరారు.కేంద్రాన్ని కలిసి ప్రత్యేక ప్యాకేజీ కోరతాం..ఎల్‌నినో ప్రభావం దక్షిణాది



రాష్ట్రాలపై తీవ్రంగా ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ బృందం ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి అధిక ఆర్థిక సహాయం అందించేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని అభ్యర్థించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో..కలెక్టర్ దివాకర.టీఎస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. హాఫీజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు సర్పంచులు, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవన్ నందు ఏర్పాటైన 46వ నెల నెలా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో మొత్తం 122 మంది రోగులకు ప్రముఖ వైద్యులు డాక్టర్ రావెళ్ల రంజిత్ వైద్య సేవలు అందించారు. అలాగే,శరత్ మాక్సి విజన్, ఖమ్మం వారి ఆధ్వర్యంలో 52 మందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేశారు. షుగర్, బీపీ, జీర్ణకోశ, ఫిట్స్, పక్షవాతం, నేత్ర సమస్యలు ఇతర అనారోగ్య సమస్యలకు వైద్యులు పరీక్షలు చేసి తగు సూచనలు ఇచ్చారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం



రూ.100లకే అందజేశారు. బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా, వసుంధర ఒకేషనల్ విద్యాలయం ప్రిన్సిపల్ ఈగ అనిల్ కుమార్, విద్యార్థినులు రోగులకు సేవలు అందించారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు స్థానిక వ్యాపార ప్రముఖులు మాటూరి శేషగిరిరావు, స్వర్గీయ సుగుణ దంపతుల కుమారుడు మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ ప్రసాద్, మందడపు శ్రీనివాసరావు, దండా సూర్యనారాయణ, వాలంటీర్లు షేక్ అబ్దుల్ నబీ, షేక్ అబ్దుల్ రహీం, ఏలూరి కోదండరామారావు, కొత్త సోమశేఖర్, సామాల మల్లికార్జునరావు, బొడ్డు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లక్ష్మణరావుకు మాతృవియోగం.

**నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

బైరవునిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గుండపనేని లక్ష్మణావు మాతృమూర్తి కమలమ్మ (85) ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మృతురాలికి ఐదుగురు కుమార్తెలు, ఇరువురు కుమారులు ఉన్నారు. మృతదేహాంను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యాక్షుడు



సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు.

పోలంపల్లి నాగేశ్వరరావులతో పాటు పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఫోన్ ద్వారా సంతాపం తెలిపి ఓదార్చారు. భైరవుని పల్లి సర్పంచ్ మాతృమూర్తి మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సర్పంచ్ ను ఫోన్ ద్వారా ఓదార్చారు. మృతి పట్ల సంతాపం ను ప్రకటించారు.కుటుంబ




# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన పొంగులేటి



**కూసుమంచి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త ) :**

మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సునీల్‌దత్‌లతో కలిసి లబ్ధిదారులకు మొత్తం రూ.30,03,480 విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా ప్రజా పాలన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, సర్పంచ్ కొండా కృష్ణవేణి, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వాడ వాడన దుర్గాదేవికి పూజలు



**నేలకొండపల్లి, అక్టోబర్11 ప్రభాతవార్త:**

దేవీ నవరాత్రుల సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం మండపాల వద్ద దేవి విగ్రహాల ఏర్పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని డిజే, కోలాటం, నృత్యాలు, ఆటా, పాటలతో సందడి గా తీసుకొచ్చారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ మండపం లో ప్రతిష్ఠించారు. మండలంలోని వాడ, వాడ న అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాకంగి గణేష్, వై.కృష్ణారావు, వి.నాగబాబు, ఎం.నాగబ్రహ్మం, కాకంగి అశోక్, కిరణ్, గోపి, కోల నాగేశ్వరరావు, ఇందిరా, మద్రబోయిన గోపి, ఉదయ్, కోసూరిపానకాలు, కోసూరి రాజబాబు, బోయిన నాగరాణి, మాధవి, కోసూరి అన్నపూర్ణ, తేనే రోజామణి, శ్రీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా సంద్ర కలప తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**మరిపెడ, అక్టోబర్11, ప్రభాతవార్త:**

పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్రమంగా సంద్ర కలపను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. మండలంలోని అనేపురం-గిరిపురం రహదారిపై చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎలాంటి అనుమతులు లేకుండా మహీంద్రా ట్రాక్టర్‌లో సంద్ర కలపను సూర్యాపేట జిల్లాకు తరలిస్తుండగా పోలీసులు గుర్తించారు.కలప తరలింపునకు సంబంధించి సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో సూర్యాపేట జిల్లాకు చెందిన గుగులోత్ రమేష్, ధారావత్ సాయిని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం పట్టుబడిన ట్రాక్టర్‌తో పాటు కలపను అటవీశాఖ అధికారులకు అప్పగించినట్లు అదనపు ఎస్సై పొన్నం ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# సీఎం చేతుల మీదుగా పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

**వచ్చేనెల ఆఖరుకల్లా ఫ్యాక్టరీ పనులు పూర్తి చేయండి అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**ఫ్యాక్టరీ పనులుపరిశీలించిన మంత్రి**

**సత్తుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏన్కూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో ఆయిల్ ఫెడ్ చే రూ115 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అధునాతన మలేషియా టెక్నాలజీతో నూతనంగా నిర్మిస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఫ్యాక్టరీ పనులు పరిశీలించారు. అనంతరం ఫ్యాక్టరీ సమీపంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ ప్రాంత పామాయిల్ రైతుల ఉపయోగం కోసం నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులు వచ్చే ఆ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ ఫ్యాక్టరీని ప్రారంభించుకొని రైతులకు అంకితం చేద్దామని ఆలోచనలో ఉన్నామని సమావేశంలోమంత్రితుమ్మలవివరించారు. ఫ్యాక్టరీ నిర్మాణప్రదేశాన్ని జరుగుతున్న పనులు, మిగిలిన జరగాల్సిన పనులు తీరును మంత్రి తుమ్మల ఆయిల్ ఫెడ్ రాష్ట్ర ప్లాంట్స్ అండ్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తాను గత ఏడాది ఈ ఫ్యాక్టరీని భూమి పూజ చేసిన దగ్గర్నుంచి ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ కి సంబంధించిన మెకానికల్, సివిల్ పనులు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత కాంట్రాక్టర్ చే వేగంగా పనులు చేపట్టినందుకు ఈ సందర్భంగా అధికారులను మంత్రితుమ్మలఅభినందించారు. అదే చొరవతో ఆయిల్ఫెడ్ అధికారులు మిగిలిన కొద్దిపాటి ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి వచ్చేనెల చివరికల్లా పూర్తి చేసి సిద్ధం చేస్తే ముఖ్యమంత్రి చే ప్రారంభించుకుందామని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. ఈఫ్యాక్టరీప్రారంభించుకుంటే ఏన్కూరు ,సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు ,తల్లాడ, వైరా, మండలాల కు చెందిన, తదితర ప్రాంతాల పామాయిల్ రైతాంగానికి ఎంతో అందుబాటులో ఉంటుందని మంత్రి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ పంటల్లో పామాయిల్ పంట సాగుకుమించినది లేదని, రైతులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పామాయిల్ పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా రైతాంగానికి మంత్రి తుమ్మల సూచించారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి పుట్టిల్లు లాంటిదని, తాను ఖమ్మం ,పాలేరు, అలాంటి నియోజకవర్గాల్లో ఉన్న అత్తారింటికి వెళ్లిన ప్రాంతాలు లాగా ఉంటాయని తాను ఎక్కడున్నా సత్తుపల్లి కి వస్తే పుట్టింటికి వచ్చినట్లు ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఏ అవకాశం వచ్చిన ముందు సత్తుపల్లి ప్రాంతానికి ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణాలు పూర్తి అయి రైతులకు అంకితం చేస్తే ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం తరఫున ఏకైక పామాయిల్ ఫ్యాక్టరీ కానుంది. ఈ సమావేశంలో రాష్ట్ర పామాయిల్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ప్లాంట్స్ అండ్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి, ఫ్యాక్టరీ ఇన్చార్జి పవన్ కుమార్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు, అశ్వారావుపేట, అప్పారావుపేట, ఫ్యాక్టరీ మేనేజర్లు కార్తీక్, నాగబాబు, కాంగ్రెస్ నాయకులు బండి గురునాథరెడ్డి, చల్లగుండ్ల నరసింహారావు, వెల్ది జగన్మోహన్రావు, మందపాటి రామిరెడ్డి, ఎస్సై ప్రదీప్, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.





# ఇల్లందు అంగన్వాడి టీచర్స్ ఎంపికల్లో అవకతవకలు



**ఇల్లందు, అక్టోబర్ 11 , ప్రభాతవార్త:**

ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న టీచర్ల ఎంపికలు ప్రక్రియలు ఖాళీగా అవకతకలు జరిగినట్లు ఒక్కొక్కటిగా తేటతెలమవుతుంది. ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఎంపిక ప్రక్రియ పూర్తిగా వారి అనుకూలంగా ఉన్న వారికి ముడుపులు చెల్లించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి టీచర్ పోస్టులు కట్టబెట్టేందుకు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులను మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు చక్రం తిప్పినట్లు స్పష్టమవుతుంది. పూర్తిగా ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలకు విరుద్ధంగా, ప్రాజెక్ట్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎంపిక ప్రక్రియ కొనసాగినట్లు కనిపిస్తుంది..

**దరఖాస్తు ఒక కేంద్రంలో ఇంటర్వ్యూ మరో కేంద్రానికి**

ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చర్ల రోడ్డు అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీగా ఉంది. తోపాటు రొంపేడు1 కేంద్రాల్లో కూడా టీచర్ పోస్టు ఖాళీగా ఉంది. చర్ల రొంపేడు అంగన్వాడి కేంద్రానికి భానోత్ పల్లవి అనే అభ్యర్థిని దరఖాస్తు చేసుకుంది. రొంపేడు 1 కేంద్రానికి భాను శ్రీ దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ వరకు బానే ఉంది అయితే చర్ల రొంపేడు అభ్యర్థికి చర్ల రొంపేడ్ పరిధిలో ఇంటర్వ్యూ నిర్వహించారు. రొంపేడు1 కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న భాను శ్రీ కి కూడా చర్లరంపేట పరిధిలోని ఖాళీగా ఉన్న స్థానానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు ఇక్కడే అసలు సందేహం మొదలైంది ఒక కేంద్రానికి దరఖాస్తు చేసుకుంటే మరో కేంద్రానికి ఇంటర్వ్యూలు నిర్వహించడం ఏంటి కాల్ లెటర్ పంపివ్వడమేంటి ఇవన్నీ చూస్తుంటే భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు అర్థం అవుతుంది. నిబంధనలకు విరుద్ధంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు నియమాలకు వ్యతిరేకంగా ఎంపిక ప్రక్రియ ఎలా సాధ్యమైంది. నిబంధనల ప్రకారం అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న నోటిఫికేషన్లో ఉన్న నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి ఎంపికలు కూడా అదే విధంగా జరగాలి కానీ ఇక్కడ పూర్తిగా వాటిని విస్మరించి పక్క కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థిని మరో కేంద్రానికి అర్హురాలుగా



**దరఖాస్తు ఒక కేంద్రానికి**
**ఇంటర్వ్యూ మరో కేంద్రానికి**
**బహిరంగంగా దరఖాస్తుదారుల ఆరోపణలు ఫిర్యాదులు**
**శిశు సంక్షేమ శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధం**

ఇంటర్వ్యూ నిర్వహించటం మీ సమయాన్ని గురిచేస్తుంది.

**మంత్రి సీతక్కకు ఫిర్యాదు చేస్తా అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా : పల్లవి**

ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జరిగిన అంగన్వాడీ టీచర్ల భర్తీ ఇలా విషయంలో జరుగుతున్న అవకతవకల సంబంధించిన విషయాలను రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి ఫిర్యాదు చేస్తానని చర్ల రేంపేడు కాళీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న తెలిపారు. తాను దరఖాస్తు చేసుకున్న కేంద్రానికి మరెవరు దరఖాస్తు చేసుకోలేదని. ఈ పోస్టుకు తానే ఎంపిక కావాల్సి ఉండగా అధికారులు లేక రాజకీయ ఒత్తిడితోనో మరో కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి నీకి తాను చేసుకున్న కేంద్రానికి ఇంటర్వ్యూ నిర్వహించటం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు ఈ విషయమై ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్కు జిల్లా సంక్షేమ అధికారికి ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కి ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కి లికితపూర్వక ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విష్యయంలో తనకు పూర్తిస్థాయి న్యాయం జరగకపోతే, అవకతవకల్ పాల్పడిన వారిపై అధికారికంగా చర్యలు తీసుకోకపోతే తాను న్యాయస్థానాన్ని ఆశయిస్తానని, రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయపోరాటంకి నిరసన దీక్ష సైతం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం (అక్టోబర్ 12) కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కలెక్టర్ అంకిత్ సూచించారు. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని, అధికారులు వాటిని స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**ఐటీడీఏ పీఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

**భద్రాచలం, అక్టోబర్ 11(ప్రభాతవార్త):**



భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. ఈ మేరకు ఆదివారం వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు. సంబంధిత శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సోమవారం ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాలకు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు.